విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 29 సెప్టెంబరు 2024 8 పేజీలు

మద్యం షాపులను నియంత్రించాలి

నూతన మద్యం పాలసీని నిరసిస్తూ మహిళా సమాఖ్య ధర్నా

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులను నియంత్రించాలని మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. శనివారం విజయవాడ కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్‌లో మద్యం నూతన పాలసీని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యధావిధిగా ప్రభుత్వమే మద్యం షాపులు నడలపాలన్నారు. ప్రైవేటుకు మద్యం షాపులు ఇస్తే ఆందోళన దిగ్గుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మద్యం ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేస్తామని చెప్పి ఆ మాట పై మద్యం అమ్మకాలు జరగాయన్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్న మద్యం షాపులు కాకుండా మరికొన్ని మద్యం షాపులు పెట్టేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. ప్రైవేట్ సంస్థలకు ద్వారా మద్యం అప్పగించే ప్రయత్నలు చేస్తున్నారన్నారు. మద్యంతోనే వచ్చిన ఆదాయంతో ప్రభుత్వం నడపాలకుంటున్నారు. మద్యం వాల్లే ఒక వైపు మహిళా పై దాడులు జరుగుతున్నాయని, అత్యాచారాలు జరుగున్నాయని, కుటుంబాల్లో మద్యం చిచ్చు పెడుతుందన్నారు.ఎన్నికల ముందు మద్యాన్ని నియంత్రిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం మాట పై తప్పుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేయాలని, ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకే అమ్మకాలు చేయాలన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్యం షాపులు వద్దన్న చోట -మిగతా 2 లో ...

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం

భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలి : ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సర్దార్ భగత్ సింగ్ అందించిన పోరాట స్ఫూర్తితో ప్రభుత్వాల విద్య, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని గుంటూరు నగరం కొత్తపేట మల్లయ్య లింగం కార్యాలయం వద్ద నుంచి భగత్ సింగ్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత బానిస సంకెళ్ళు తెంచడం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ ధ్రువతార భగత్ సింగ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేస్తూ బ్రిటీషర్ల ఉరికంబాన్ని ముద్దాడి అమరత్వం పొందిన విప్లవ ధ్రువతార భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ పోరాట పటిమకు బ్రిటిష్ ముష్కరుల గుండెల్లో రైళ్లు పరిగేతించినందునే వారిని అర్థాంతరంగా ఉరితీయాల్సిన దీన పరిస్థితి బ్రిటీషర్లకు ఏర్పడిందని అన్నారు. నేటి సమాజంలో నెలకొన్న అసమానతలపై, విద్యను అంగడి సరకుగా, -మిగతా 2 లో ...

కార్మికుల సమస్య పరిష్కారం

-36 గంటల దీక్షకు దిగొచ్చిన అధికారులు
- సమస్యలు పరిష్కరిస్తామని హామీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సమస్య శనివారం పరిష్కారమైంది. నోటీస్ బోర్డులో కార్మికుడిని తొలగిస్తున్నట్టు సూపర్‌వైజర్ చక్రవర్తి రాయడంతో మొదలైన -మిగతా 2 లో ...

గుంటూరు ఛానల్ ఆధునీకీకరణకు ప్రణాళికలు

బడ్జెట్‌లో రూ.100 కోట్లు కోరతాం : కేంద్ర మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో రైతులకు అత్యధిక ప్రయోజనం కలిగే గుంటూరు ఛానల్ ఆధునీకికరణ, విస్తరణ పనులను సీఎం నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రారంభించి పూర్తి చేసేలా పకడ్బందీగా ప్రణాళికను రూపొందించి అమలుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర గ్రామీణాభి వృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ -మిగతా 2 లో ...

వరదల్లో శ్రమించిన పారిశుద్ధ్య కార్మికులకు బోనస్ ఇవ్వాలి

బియ్యం, చీరలు, దుప్పట్లు పంపిణీలో దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: బుడమేరు వరదల్లో శ్రమించిన పారిశుద్ధ కార్మికులకు బోనస్ ఇవ్వాలని, విపత్కర పరిస్థితుల్లో పారిశుద్ధ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేట ఉర్దూ స్కూల్ వద్ద -మిగతా 2 లో ...

విద్యార్థులు హక్కులు, బాధ్యతలు గుర్తించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : విద్యార్థులు చదువుతో పాటుగా తమ హక్కులు బాధ్యతల్ని కూడా తెలుసుకుంటూ ఉన్నత స్థానంలోకి వెళ్ళాలని, భవిష్యత్తు బంగారు బాట వేసుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య జిజ్ఞానమణి సూచించారు. విప్లవ వీరుడు షహీద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) -మిగతా 2 లో ...

సువర్ణ కంకణంలా జాషువా కవిత్వం

విశాలాంధ్ర-అమరావతి : అంతరాలను, కులంతరాలను దాటుతూ పద్మభూషణ్ విశ్వనారుడు గుర్రం జాషువా కవిత్వం ఒక సువర్ణ కంకణంల ప్రజ్వరిల్లిందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావులు అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమంలో జాషువా -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం

కాషాయికరణ చేసే జాతీయ నూతన విద్యా విధానం-2020కు వ్యతిరేకంగా, రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉద్యోగాలు, సరైన విద్య అందక అనేకమంది ఇబ్బందులుపడుతుంటే కూటమి ప్రభుత్వం మాత్రం లడ్డూ చుట్టూ రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. రాబోయే రోజులలో బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం విద్యార్థులందరిపై ఉందని అన్నారు. విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి భగత్ సింగ్ లాంటి వారి జీవిత చరిత్రను నేటి యువతకు తెలిసేలా చేసినప్పుడే... యువత చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సరైన మార్గంలో నడుస్తుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, మాజీ నాయకులు బి.వెంకటేశ్వర రెడ్డి, ఆకిటి అరుణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, యశ్వంత్, డేవిడ్ గౌతమ్, ఖాసీం వలి, జానీ, కిరణ్, సాంబ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులను నియంత్రించాలి

పెట్టామని చెప్పారన్నారు. అదే మాటలపై పవన్ కళ్యాణ్ నడుచుకోవాలన్నారు. గుడి బడి తేడాలేకుండా ఎక్కడ పడితే అక్కడ మద్యం షాపులు పెడుతున్నారని తెలిపారు. హైవైలా వైపు మద్యం షాపుల ఉన్నాయని చెప్పారు. మద్యంతోనే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాతపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులు నియంత్రించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు కొట్టు రమణరావు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, నగర కార్యవర్గ సభ్యులు డీ.సితారావమ్మ, దుర్గాసి రమణమ్మ, చింతాడ పార్వతీ, నిలాపు భాగ్యలక్ష్మీ, బీ.శాంత.ఆర్.ఆనసూయ, జీ.రాహెలమ్మ, కొట్టు విజయలక్ష్మీ, పడాల తవుడమ్మ, తాడి ప్రమీల, సావిత్రి, కల్యాణి, పి.నరసయ్యమ్మ, ఆర్.అచ్చితమ్మ, కే.కరుణ, వల్లమ్మ,పి.దుర్గా, మంగ, అంకమ్మ, అరుణ, అమ్మజమ్మ, పార్టీ నాయకులు ఏసు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన మద్యం పాలసీని సవరించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : అక్టోబరు 1వ తేదీ నుంచి అమలులోకి రానున్న నూతన మద్యం పాలసీని సవరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కృష్ణా జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి డిమాండ్ చేశారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రత్నకుమారి మాట్లాడుతూ మద్యం షాపుల సంఖ్య, సమయం కుదించాలని కోరారు. మద్యపానంతో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. మహిళా సమాఖ్య నాయకులు పెద్ద నిర్మల, శైలజ బాల, విజయ, సలోమి, గుత్తికొండ జ్యోతి, కంచర్ల ప్రభు కుమారి, వేము లపల్లి నాగేంద్రమ్మ, రాధిక, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రాము, సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్య పరిష్కారం

సంఘటన చిలికి చిలికి గాలి వానలా మారి 36 గంటల పాటు పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తించకుం డా నిరసనకు దిగడానికి కారణమైంది. ఈ విషయమై ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ఎండి ఎం హరిప్రసాద్ కార్మికులతో చర్చించడానికి మచిలీపట్నం ఇచ్చారు. కార్మికుల సమస్యలపై వారు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన బాధ్యతపై కాంట్రాక్టర్ ఎండి హరిప్రసాదును సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు నిలదీశారు. దానికి ఆయన స్పందిస్తూ కార్మికుల సమస్యలకు వెంటనే పరిష్కరిస్తామని వారికి రావాల్సిన బకాయిలన్నీ వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్, కార్మికుల మధ్య చర్చలు జరిగిన తర్వాత హాస్పటల్ ఆర్ఎంఓ డాక్టర్ నిరంజన్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు ఏ విధమైనవి అయినప్పటికీ అది మా దృష్టికి తీసుకురావాలని, లేకుండా నిరసనలు అంటూ దిగిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మందలించారు. ఏది ఏమైనప్పటికీ సమస్యలు శాంతి యుతంగా పరిష్కరించుకోవాలి గాని ఏ విధమైన గొడవలు చేయరాదని ఆయన కార్మికులకు సూచించారు. కార్మికులపై అధికారం చలాఇస్తున్న చాలా సూపర్వైజర్‌ను ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఏఐటీయూసీ నియోజవర్గ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్, మహిళా సమైక్య నాయకురాలు ఓడుగు రత్నకుమారిలు పాల్గొన్నారు.

సువర్ణ కంకణంలా జాషువా కవిత్వం

చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కవిత్వం ద్వారా సమాజాన్ని చైతన్యం వైపుకు నడిపించిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అని కొనియాడారు. ఆయన సాహిత్యం, వ్యక్తిత్వం సామాజిక చైతన్యానికి కొత్త ఊపిరి లాంటిదని అన్నారు. జాషువా చిన్నతనం నుంచే అంటరాని వాడిగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని అవహేళన మధ్య దుర్భర దారిద్ర్యం మధ్య తన జీవితాన్ని కత్తి మీద సాముల నడిచిందని తెలిపారు. ఆయన ఉపాధ్యాయునిగా మూకీ చిత్రాలకు కదా వాచకునిగా మద్రాస్ ఆల్ ఇండియా రేడియోలో పనిచేస్తూ కవికోకిల, కవితా విశారద, నవయుగ కవి చక్రవర్తి, విశ్వకవి, విశ్వ సామ్రాట్ బిరుదులతో అటు కవిత్వం ఇటు సాహిత్యం ద్వారా నాటక పదజాలాన్ని ముందుకు నడిపిస్తూ నేటికీ ఏనాటికి చరిత్రలో కళాకారుల హృదయాలలో స్థిరత్వాన్ని పదిలపరచుకున్న గుర్రం జాషువా రచించిన సత్యహరిశ్చంద్ర కాటిసీను పద్యాలు కళాకారులు, ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్రగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జాస్తి సత్యం, జి.రాజు, పానయ్య, శరత్, ఎస్కే సతార్, మస్తాన్, రామయ్యమాదాసు, పేతూరు, ఎం.ఆంజనేయులు, కె.మంత్రాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వరదల్లో శ్రమించిన పారిశుద్ధ్య కార్మికులకు బోనస్ ఇవ్వాలి

బుడమేరు వరదల్లో నిరంతరం శ్రమించిన పారిశుధ్య కార్మికులకు శనివారం బియ్యం, దుప్పట్లు, చీరలు, టవల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వరద ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలు ఎంతో నష్టపోయారని, ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం అరకొరగా ఉందన్నారు. మానవ తప్పిదాలే వరదలకు కారణం అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పారిశుద్ధ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. బుడమేరు ఆక్రమణలను తొలగించాలని 'బుడమేరు ఆపరేషన్" ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా అమలు చేయాలని కోరారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు బియ్యం, చీరలు దుప్పట్లు పంపిణీ చేయడం అభినదనీయం అన్నారు. ప్రజలు నష్టపోయింది కొండంత ప్రభుత్వ సహాయం గోరంత అన్నారు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం పెంచాలని కోరారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ గండికోట రంగారావుని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, మహిళా సమాఖ్య నాయకురాలు దిల్షాద్ బేగం, సీపీఐ నాయకులు భాషా , ఏఐవైఫ్ నగర కార్యదర్శి లంకా గోవింద రాజులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కారేపు కార్తిక్ , ఏఐవైఎఫ్ నాయకులు సింగం శెట్టి మోహన్ ప్రసాద్, శ్రీరం రవి, మనోజ్ కుమార్, ప్రసాద్ విజయవాడ ఆటో యూనియన్ నాయకులు జనార్ధన్, వెంకచ్చి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు హక్కులు, బాధ్యతలు గుర్తించాలి

కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం విశ్వ విద్యాలయం ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సంస్కరణ సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయనమాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే పోరాటం నడిపించి అమరులైన భగత్ సింగ్, అల్లూరి, చేగువేరా వంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని,నేటి యువత ముందు అనేక సవాళ్లు ఉన్నాయని వాటిని అధిగమించి ముందుకు సాగాలని అన్నారు. రిజిస్ట్రార్ శోభన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, సామాజిక కార్యక్రమాలలో పాల్గొని సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని, దీని కొరకు భగత్‌సింగ్‌ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగళ్ళ సాయి కుమార్ మాట్లాడుతూ బ్రిటిషు వారు అనాడు చేసే పాలక ప్రజా వ్యతిరేక విధానాలు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా యువతను సమీకరించి విప్లవ యోధుడు భగత్ ఉరి శిక్ష ను సైతం ముద్దాడుతూ వీర మరణం చెందారని అన్నారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా కన్వీనర్ సాధిక్ బాబు, రంజిత్, జగదీష్, సుధీర్, కరిముల్లా , యూనివర్శిటీ నాయకులు సూరజ్, యువరాజ్, దానుంజయ తదితరులు పాల్గొన్నారు. తొలుత భగత్ సింగ్ చిత్ర పటానికి పూలదండలు తో నివాళులు అర్పించారు.

పండ్ల మార్కెట్ ముఠా కార్మికుల కూలిరేటు 15శాతం పెంపు

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్‌లో ముఠా కార్మికుల కూలిరేటు 15శాతం పెంచినట్లు ఏఐటీయూసీ విజయవాడ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు తెలిపారు. యాజమాన్యాలతో శనివారం ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకత్వం చర్చలు జరిపిన సందర్భంగా కుదిరిన ఒప్పందం మేరకు కూలిరేటు పెంచినట్లు చెప్పారు. ఈ చర్చల్లో తనతో పాటు పండ్ల మార్కెట్ ముఠా కార్మిక సంఘం(ఏఐటీయూసీ) కార్యదర్శి బోను చిన్న శ్రీరాములు, సీఐటీయూ నాయకులు ఎం.సీతారామయ్య, ముఠా కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరామచంద్రమూర్తి, వియ్యపు నాగేశ్వరరావు, నాయకులు ఇ.నాగిరెడ్డి, చిక్కాల పుల్లారావు, కర్రి శ్రీనివాసరావు పాల్గొన్నట్లు వివరించారు.

"బిగ్ ఫాంటసీస్"ని ప్రారంభించిన ఐటీసీ సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ

విశాలాంధ్ర-విజయవాడ : బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ (పెద్ద కలలు: మీ ఊహలకు రెక్కలు తొడగండి)" అనే కార్యక్రమాన్ని ఐటీసీ సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నిర్వహించింది. కార్యక్రమంలో మందిరా బేడి, ప్రకాశ రావు (మాజీ ఇస్రో డైరెక్టర్), డాక్టర్ మేఘా మహాజన్ (డీఎం - నిమ్హాన్స్), రోహన్ డి అల్మేడా (ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ పాఠశాల) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో "ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్" (పిల్లల ఊహను ప్రేరేపించడం ప్రాముఖ్యత) అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి కల్పన అనేది ప్రాథమిక అంశంగా ఎలా నిలుస్తుంది ,అది సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుంది, కొత్త ఆలోచనలను రేకెత్తించడంలో సవాళ్లను అధిగమించడంలో వారికి ఏ విధంగా సహాయపడుతుందనే అంశాలను ప్యానెల్ చర్చించింది.

గాయని భారతికి మధుర గాన సరస్వతి బిరుదు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : గాయని బెల్లంకొండ భారతికి మధురగాన సరస్వతి బిరుదు ప్రదానం జరిగింది. ప్రణవి సంస్థ వ్యవస్థాపకుడు కారుమంచి రాజు పర్యవేక్షణలో కవి కోకిల గుర్రం జాషువా జయంతి సందర్భంగా ప్రణవి మ్యూజికల్ అకాడమి శనివారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయ కళా వేదిక పై నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు బిరుదు ప్రదానం, సత్కారం చేశారు.

గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు ప్రణాళికలు

తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గల్లా మాధవి, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్‌తో కలసి జలవనరుల శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖపై సమీక్ష నిర్వహించారు. జల వనరుల శాఖపై జరిగిన సమీక్షలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కలెక్టర్ నాగలక్ష్మీ, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు చానెల్ పొడిగించాలని రైతులు ఎప్పటి నుంచో కోరుతున్నారని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కృష్ణ రివర్ ఫ్లోడ్ బ్యాంక్ పటిష్టపరచడానికి, గుంటూరు చానెల్ ఆధునీకికరణ, పొడిగింపు, గుంటూరు నల్ల డ్రైన్ ఆధునీకికరణ, నల్లమడ ఆధునీకికరణ పనులకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అయితే గత వైసీపీ వీటిని విస్మరించిందన్నారు. సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ ఉమామహేశ్వర రావు, ఈఈలు ఎన్‌వీకే ప్రసాద్, బి.మురళి కృష్ణ, వెంకట రత్నం, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, స్కిల్ డెవలప్‌మెంట్ పీఐఏ సునీల్, సీడ్ ఆప్ మేనేజర్ శివప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి రఘు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రణయ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ జబీర్ భాష, పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి, మహిళా ప్రాంగణం మేనేజర్ కృష్ణవేణి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుభాని, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సిద్దయ్య పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

విశాలాంధ్ర-విజయవాడ: భగత్ సింగ్ స్ఫూర్తితో యువజన ముందుకు సాగుదామని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు అన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. హనుమాన్ పేట దాసరి భవన్‌లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నవజీవన్ బాల భవన్ లో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి భగత్ సింగ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్ర బాబు, మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువజన సమస్యల పై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల భార్గవ్, లంకా గోవిందరాజులు, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ కారెపు కార్తీక్,నగర సహాయ కార్యదర్శి శింగం శెట్టి మోహన్ ప్రసాద్ , శీరం రవికుమార్, గుంజా క్రాంతి, తదితరులు పాల్గొన్నారు. సీపీఐ 58వ డివిజన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐవైఎఫ్ డివిజన్ కార్యదర్శి పగిడిపల్లి నాగరాజు పూలదండ వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ. భాస్కరరావు మాట్లాడుతూ "విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే అన్నారు. అన్యాయాన్ని ఎదిరించే విషయంలో యువత కూడా భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు." అనంతరం ప్రజలకు మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ, పి.వినయ్, వి.సంపత్, కె. ఉమా మహేశ్వరరావు, కె.ముక్తేశ్వరరావు, బి.వెంకట స్వామి మరియు స్థానిక నాయకులు యం.గురునాధం, సి. హెచ్. గురవయ్య పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వాంబే కాలనీలో సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్నటువంటి విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మత ద్వేషాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని లంకా గోవిందరాజులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె కార్తీక్,నాయకులు సింహాచలం, ఆసిఫ్,భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. భగత్‌సింగ్ అంటే ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక పాయకాపురం ఎస్సీ బాలికల వసతి గృహంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. . ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయి కుమార్, హాస్టల్ వార్డెన్ సుజాత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర అధ్యక్షులు రంజిత్ , సహాయ కార్యదర్శి సుధీర్ నాయకులు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో బాలుడు అదృశ్యం

విశాలాంధ్ర-గన్నవరం : ఇంటి నుంచి వెళ్లిన బాలుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. గన్నవరం పరిధిలోని పామర్తి నగర్‌కు చెందిన కావేటి శేషు కుమార్ కుమారుడు మధుకర్ శుక్రవారం ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి : మంత్రి రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రజల ఆకాంక్ష లకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక 12వ డివిజన్ రైలుపేటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం చివరిరోజు సందర్భంగా మంత్రి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు అత్యధిక మెజారిటీ ఇచ్చిన విషయం మంత్రి గుర్తు చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, ఇలియాస్ పాషా, వెంకన్న, శ్రీరాములు, స్థానిక నాయకులు, ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘాల ప్రతినిదులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టాక్సీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : సీనియర్ టాక్సీ డ్రైవర్ ఘంటా పున్నయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి రాజా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టాక్సీ యూనియన్ నాయకులు కటికల అప్పారావు, మాజీ వార్డు సభ్యులు మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి కొండచిలువ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అడవుల్లో కనిపించే కొండచిలువ.. జనావాసాల్లోకి రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. చెరువు కట్ట బజార్ బైపాస్ రోడ్డులో అర్ధరాత్రి కొండచిలువను చూసినా ప్రయాణికులు స్థానికులు పరుగులు తీశారు. కొందరు యువకులు శుక్రవారం రాత్రి సమయంలో ప్రయాణం చేస్తుండగా బైపాస్ రోడ్డులో కొండచిలువ రోడ్డు దాటుతు జనవాసాల్లోకి వెళ్తున్న కొండచిలువను చూసి వారు భయాందోళనలతో కర్రలతో కొట్టి అనంతరం ట్రాక్టర్‌తో తొక్కించి చంపివేశారు.

అవురుపూడిలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-కూచిపూడి : అవురుపూడిలో శనివారం షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. నాగులపాటి వీరాస్వామి తాటాకు ఇల్లుతో పాటు రూ.50 వేల నగదు, రేషన్ కార్డు ఆధార్ కార్డు వంట సామాగ్రి కాలిపోయింది. కార్యదర్శి ఏ శిరీష ద్వారా సమాచారం అందుకున్న పామర్రు ఫైర్‌స్టేషన్ అధికారి కే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది మంటలను అదుపు చేశారు. స్థానిక గ్రామ రెవెన్యూఅధికారికే. శ్రీనివాసరావు తాసిల్దార్ కే మస్తాన్.కి సమాచారం అందజేశారు. ఆస్తి నష్టం తెలియాల్సి ఉంది.

వ్యర్థాలకు కొత్త రూపం తెచ్చిన విద్యార్థులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక ఎస్.సి.ఆర్.ఎం పాఠశాలలో శనివారం వేస్ట్ టు ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను విద్యాశాఖాధికారులు జగన్మోహన్ రావు, గోపాల్ నాయక్ విద్యార్థులచే ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలను పర్యవేక్షించిన అధికారులు ఉత్తమ ప్రదర్శనలను ఎంపికచేయ్యగా అంగలూరు గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినుల ప్రదర్శన ప్రథమ స్థానంలోనూ, కౌతవరం జిల్లా పరిషత్ విద్యార్థుల ప్రదర్శన ద్వితీయ స్థానంలోనూ మరియు గుడ్లవల్లేరు ఎస్.సి.ఆర్.ఎం హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన తృతీయ స్థానంలోను నిలిచాయి.

చట్టాలపై అవగాహన ఉండాలి : సీఐ

విశాలాంధ్ర-చల్లపల్లి : చట్టాపై విద్యార్థులకు అవగాహన ఉండాలని సీఐ ఈశ్వర రావు సూచించారు. చల్లపల్లి పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక విజయా అకాడమీలో శనివారం సాయంత్రం విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సి ఐ మాట్లాడుతూ ఫోక్సో చట్టం గురించి, గుడ్ టచ్..బ్యాడ్ టచ్ల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఎస్ ఐ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మా బాబు ఆచూకీ గుర్తించండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఇంటి నుండి కనపించకుండా తమ కుమారుదు వెళ్ళిపోయ్యి ఏడాది అవుతుందని దీనిపై పిర్యాదు చేసినా ఆచూకీ లభించలేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణం స్పందించి తమ కుమారుడు అచూకీ గుర్తించి తమకు అప్పగించాలని దంపతులు వేడుకున్నారు. శనివారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో మధుర నగర్ పప్పుల మిల్లు గేట్ సమీపంలో ఆంజనేయ స్వామి గుడి వెనుక వైపు నివాసం ఉంటున్న ముదిలీ మురళి, లక్ష్మి దంపతులు మాట్లాడుతూ తమ కుమారుడు మోహిత్ తేజ(10) గత సంవత్సరం అక్టోబరు 1వ తేదీ తెల్లవారుజామున 1గం.కు ఇంటి నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. 2 గం.ల సమయంలో గుణదల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసామన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి విచారణ చేశారన్నారు. అయినా నాటి నుంచి బాబు ఆచూకీ కోసం చేయని ప్రయత్నం లేదన్నారు. ఇదే విషయమై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా బాబు ఆచూకీ కనుగొంటామని భరోసా ఇచ్చారని చెప్పారు. అయితే నేటి వరకూ ఎటువంటి సమాచారం లేదని వాపోయారు. తమకు ఎవరితోనూ విభేదాలు, అనుమానాలు లేవని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి బాబు ఆచూకీ కనుగొనాలని ప్రాధేయపడ్డారు. ఎవరికైనా కనబడితే 9666693007 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు మెచ్చేలా పోషకాహారం : కలెక్టర్ సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : చిన్నారుల్లో ఆకలి, పోషకాహార లోపం, హాజరు తక్కువ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తోన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం విద్యార్థులకు మెచ్చేలా వారి ఇష్టా ఇష్టాలను పరిగణలోకి తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కార్యక్రమంపై శనివారం కార్యశాల జరిగింది. ఆమె మాట్లాడుతూ తరగతి గదిలో ఏ ఒక్క విద్యార్థి ఆకలితో ఉండరాదని, పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో సుబ్బారావు, మిడ్ డే మీల్స్ ఏడీ కుమార్, న్యూట్రీషిన్ డా.సుష్మా తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ తనిఖీ

సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎంలను భద్రపరిన గోదామును జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన శనివారం పరిశీలించారు. ఈవీయంలను భద్రపర్చిన జిల్లా ఎలక్షన్ గోడౌన్‌కు వేసిన సీల్‌లను, ఈవీఎంల రక్షణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎం.దుర్గాప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే తాతయ్య పరామర్శ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన కొంతమంది విద్యార్థులు ఆటోలో జగ్గయ్యపేట పట్టణంలో గల ఒక ప్రైవేటు కళాశాలకు వస్తుండగా బూదవాడ త్రిపురవరం గ్రామాల మధ్యలో ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ఘటనలో విద్యార్థులు గాయాల పాలయ్యారు. వీరిని స్థానికుల సహాయంతో జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించి, డాక్టర్లను మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం బాధితులను ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

భగత్ సింగ్ దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భగత్ సింగ్ దేశభక్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని భారత ఐక్య విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సందెపోగు ఉదయ్ కుమార్, ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి మర్రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం షహీద్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు వించిపేటలోని కేబీ టాలెంట్ స్కూల్‌లో భారత ఐక్య విద్యార్థి సమాఖ్య (యూఎస్‌ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కాసాని గణేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం తమ ప్రాణాల సైతం లెక్కచేయని భగత్‌సింగ్ దేశభక్తిని నేటి తరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాషా, మల్లేపు లక్ష్మీనారాయణ, మంగళగిరి శేషు, అనకాపల్లి కనకరాజు, కంకిపాటి అనిల్‌కుమార్, కాలే రాణి, సోమి ఎల్లమ్మ, యుఎస్‌ఎఫ్ఐ విద్యార్థి నాయకులు జాన్ బాబు, భాగ్యరాజ్, యువరాజ్, ఎస్‌డీ.సిరాజ్, కృష్ణ, ఆర్య, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కౌతవరం మాజీ పిఏసిఎస్ చైర్మన్ చిన్ని మృతి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరం గ్రామ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ మాజీ చైర్మన్ వడ్డమూడి నాగ మోహన్(చిన్ని 50) శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్ని 15 రోజులక్రితం వైద్యానికి హైదరాబాదు కు వెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. చిన్ని మృతితో కౌతవరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్ని మృతి పట్ల మండలంలోని పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు విచారం వ్యక్తం చేశారు.

సీపీని కలిసిన ఏఎస్ఐలు, హెచ్‌సీలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రాష్ట్ర ప్రభుత్వం పోలీస్‌శాఖలో పోలీస్ సిబ్బందికి కల్పించిన పదోన్నతుల లో భాగంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సర్వీసు ప్రాతిపాదికన అర్హతను బట్టి నలుగురిని హెచ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఏడుగురు కానిస్టేబుల్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతులు కల్పించి బదిలీ చేశారు. ఈనేపధ్యంలో శనివారం వీరందరూ సీపీ ఎస్వీ.రాజశేఖరబాబును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పదోన్నతులు పొందిన ఏఎస్ఐలు : సిహెచ్.ఎస్ఎస్ రావు, కే.ఇమ్మాన్యుల్, ఆర్.ప్రసాదరావు, ఈ.బాలాజీ, హెడ్ కానిస్టేబుల్స్: వల్లభనేని విజయ కుమార్, మాతంగి రాజేష్, వి.సంపత్ కుమార్, జి.శ్రీనివాసరావు, వి.కరుణాకర్, ఎన్.నరసింహ, పి.అశోక్‌కుమార్‌లు ఉన్నారు. పదోన్నతులు పొందిన సిబ్బందికి సీపీ రాజశేఖరబాబు అభినందనలు తెలియజేశారు.

మాజేరు వైసీపీ సర్పంచ్ భర్తపై కేసు నమోదు

విశాలాంధ్ర-చల్లపల్లి : మాజేరు సర్పంచ్(వైసీపీ) భర్త కళ్లేపల్లి లక్ష్మీనారాయణ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇటీవల సచివాలయంలో వీఆర్వో పట్ల అనుచితంగా ప్రవర్తించి వీఆర్వో బ్యాగును బయటకు విసిరేసి మరుసటిరోజున క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, గ్రామ వ్యవసాయ సహాయకురాలు మనీషాపై దురుసుగా ప్రవర్తించిన సంఘటనపై శనివారం చల్లపల్లి పోలీసు స్టేషన్లో సర్పంచ్ భర్త లక్ష్మీనారాయణపై కేసు నమోదైంది.

వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: బూదవాడలో ఇటీవల కురిసిన వర్షాలకు వరద ముంపుకు గురైన బాధితులకు రామ్ కో సిమెంట్స్ వారి సౌజన్యంతో సుమారు 600 మందికి దుప్పట్లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ పాలేరు ఒడ్డున ఉన్నటువంటి బూదవాడ నుండి రెడ్యా నాయక్ తండాకు వెళుటకు అదేవిధంగా రెడ్యా నాయక్ నుండి బూదవాడకు వెళ్ళు రోడ్డు పూర్తిగా డామేజ్ అయిపోయి రాకపోకలు లేక రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి తరుణంలో రాంకో సిమెంట్స్ స్పందించి వారి చొరవతో జేసిబి మిషన్లు ఏర్పాటు చేసి సుమారుగా 10 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఈ యొక్క రోడ్డును ఏర్పాటు చేశారు. అదేవిధంగా వరద ముంపుకు గురైనటువంటి వారికి సుమారు 600 మందికి బ్లాంకెట్స్ అందజేసినారు. వారికి ఎమ్మెల్యే తాతయ్య ధన్యవాదాలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE VII Addl. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
A.S. No. 183/2015
Between:-
Undavalli Samrajyam & Others .... Appellants
AND
Adapala Pothuraju & Others .... Respondents
To:
7వ ప్రతివాది: ఆడపాల ఉమారాణి, W/o. గంగారావు,
8వ ప్రతివాది: ఆడపాల నరేష్, S/o గంగారావు,
9వ ప్రతివాది: ఆడపాల రజని, D/o గంగారావు.
పై తెలిపిన 7, 8 మరియు 9 ప్రతివాదుల చిరునామా: డోరు నెం. 77-87/1-4, ప్రశాంతి నగర్, పాయకాపురం, విజయవాడ.
యీ నంబరు అప్పీలు దావాలో 7, 8 మరియు 9 ప్రతివాదులు అప్పీలు నోటీసులు నిమిత్తం 04-10-2024 వ తారీఖున వాయిదా ఉన్నది. కనుక యీ నంబరులో పై తెలిపిన ప్రతివాదులు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని, పై తెలిపిన శ్రీ కోర్టు వారి యెదుట ఉదయం 10:30 గం.లకు హాజరై ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానింప గలరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
వాయిదా తేదీ: 04-10-2024
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
D.P. Ramakrishna
Advocate for Appellants Vijayawada

SESHADRI RAO
GUDLAVALLERU ENGINEERING COLLEGE
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521 356, Krishna District, A.P.
Ph: 08674-273737/273888, 274649, Fax No.08674-273957
Notification for Admissions into 1st MBA under Category "B" - Convener SPOT ADMISSIONS for the Academic Year 2024-25
Applications for admission into 1st Year MBA course under Category B Admissions may be obtained from the college office or downloaded from the college website www.gecgudlavalleru.ac.in on 30-09-2024.Category B Seats: MBA - 18
Filled in applications along with copies of relevant certificates should be submitted in the college office on 30-09-2024 by paying the registration fee of Rs.2,000/- in the form of cash or D.D. The eligibility and admission will be as per the Government Orders. Annual Tuition Fee is Rs.50,000/-.
Spot Admission to the Convener vacant seats in 1st MBA will be conducted on 30-09-2024 at 10AM as per guidelines of the Convener APICET 2024. Interested students shall appear for seletion and admission along with all original certificates. Tuition fee of Rs.47,900/-. For other details contact college office 9848779121.
SRGEC/Advt/2024, dt.29-09-2024 Secretary & Correspondent

20 ఏళ్లగా గుడివాడ అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ సమగ్రంగా అభివృద్ధి చెందడమే నా ధ్యేయమని, 20 ఏళ్ల ఎమ్మెల్యే ఉన్న కొడాలి నాని వరదలప్పుడు ఏమైపోయాడాని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం నందివాడ మండలంలోని అనమనపూడి పంచాయతీ పరిధిలోని గొంగళ్ళమూడిలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసేందుకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరం కలిసికట్టుగా ముందుకు వెళుతున్నామ

న్నారు. ఈ క్రమంలో కృష్ణాజిల్లాలోని గ్రామాల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 750 కోట్లతో జిల్లా యూనిట్‌గా వాటర్ ప్రాజెక్టులకు డిపిఆర్లు సిద్ధం చేశామని, త్వరలో ఆ ప్రాజెక్టు పనులు ప్రారంభం అవుతాయన్నారు. నందివాడ మండలంలో రోడ్ల అభివృద్ధికి ఏడున్నరకోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్ల పాటు ప్రజల ఓట్లతో ఎమ్మెల్యే అయిన వ్యక్తి చరిత్రలో చూడని వరదలతో ప్రజలు కష్టపడుతుంటే ఏమైపోయాడని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావూలూరి సురేంద్రబాబు, నాయకులు పిన్నమనేని బాబ్జీ, మండల టిడిపి అధ్యక్షుడు దానెటి సన్యాసిరావు, తాసిల్దార్ మల్లికా, ఎండిఓ నాగేశ్వరరావు, నందివాడ మండల టిడిపి నాయకులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమాజ మార్పు కోరుకున్న మహాకవి గుర్రం జాషువా

విశాలాంధ్ర-అవనిగడ్డ : సమాజంలో మార్పు కోరుకున్న మహాకవి గుర్రం జాష్వా అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం కవి గుర్రం జాష్వా జయంతి వేడుకలను మండలి కార్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యుజన వికాస సమతి అధ్యక్షులు మండలి రాజా ల ముఖ్య అతిధిగా పాల్గొని జాష్వా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి బుద్ధప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పర్చూరి సుభాష్ చంద్రబోస్, దివిసీమ లలితా కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, కూటమి నాయకులు కర్రా సుధాకర్, కమ్మిలి సుబ్రహ్మణ్యం, శోబిల ఏడుకొండలు, యలవర్తి ఆది, కొల్లూరి ఇమ్మానియేలు, మేడికొండ విజయ్, కటికల అప్పారావు, మేడికొండ రవిబాబు, రేపల్లె అంకినీడు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ డిఈఈకి సూచించారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మండలి బుద్ధప్రసాద్ సబ్ డివిజన్ పంచాయితీ రాజ్ శాఖ నూతన డిఈఈ గా నియమితులైన పగడాల సురేష్ బాబు అవనిగడ్డలో మండలి బుద్ధప్రసాద్‌ను తన కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి దుసాలువా పూల బోకెలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి, కోడూరు ఎఈఈలు బొప్పన శ్రీనివాస్, వేములపల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులతో 'మన ఇల్లు - మన గౌరవం'

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : ఇళ్ల నిర్మాణాలు చేపట్టి వివిధ దశల్లో ఉన్న లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో మొహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు. పంచాయతీల వద్ద మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంపై శనివారం గృహ లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. గుడ్లవల్లేరు గృహనిర్మాణ శాఖ ఇన్చార్జి ఎఇ సురేంద్ర మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో మొత్తం 2449 మంది గృహ లబ్దిదారులు ఉన్నారని వారిలో 943 మంది లబ్దిదారులు పూర్తి గృహ నిర్మాణం చేసియున్నారని అలాగే 786 మంది లబ్దిదారులు గృహ నిర్మాణం చేపట్టి వివిధ దశలలో ఉన్నారని మిగిలిన 720 మంది లబ్దిదారులు త్వరితగతిన గృహనిర్మాణం మొదలు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆయా సర్పంచులు, అధికారులు, గృహనిర్మాణ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

కూటమి నాయకులకు జ్ఞానం ప్రసాదించండి స్వామి : కైలే

విశాలాంధ్ర-పమిడిముక్కల: వైసీపీ నాయకత్వం ప్రజల శ్రేయస్సుకు పనిచేస్తోందని కూటమి ప్రభుత్వ నాయకులు అబద్దాలు కాకుండా నిజాలు మాట్లాడే విధంగా జ్ఞానం ప్రసాదించమని శ్రీవెంకటేశ్వర స్వామి ని కొరుకున్నాని వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి జ్ఞానం ప్రసాదించమని శ్రీవెంకటేశ్వరస్వామికి పూజలు చేశారు. పవిత్రమైన తిరుమల వెంకన్న లడ్డూ కల్తీ అయిందని రాజకీయం చేసి ప్రజలను తప్పు దోవ పట్టించిన చంద్రబాబు శ్రీస్వామి వారిని కూడా రాజకీయాల్లోకి లాగి అపవిత్ర చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో భగత్‌సింగ్ 117 జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : దేశం కోసం ఉరికంభాన్ని ఎక్కి ప్రాణత్యాగానికైనా వెనుకాడని సర్దార్ భగవత్ సింగ్ 117వ జయంతి సీపీఐ 18వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలతో డివిజన్‌లోని చలసానినగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవన్ వద్ద శనివారం ఘనంగా జరిగింది. సీపీఐ 18 డివిజన్ కార్యదర్శి అంబడిపూడి మోహన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ యువజన సమాఖ్య డివిజన్ కార్యదర్శి గుంజ కాంతి పూలమాలతో భగత్‌సింగ్ చిత్రపటానికి అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ నగర నాయకులు సంగుల పేరయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ యువజన సమైక్య కార్యదర్శి తోటా ప్రవీణ్, 18వ డివిజన్ అధ్యక్షుడు షేక్ నజీర్, 18వ డివిజన్ యువజన సమైఖ్య నాయకులు సంగుల నాగబాబు, ఉస్తేల రాహేలుబాబు, మేడిబోయిన వెంగళరావు, దారా దాసు, పొట్నూరి సూరిబాబు, మహంకాళి జగన్నాధం, గుంజ దేవేందర్ పాల్గొని నివాళులు అర్పించారు.

మతం పేరుతో రాజకీయం తగదు : స్వామిదాస్

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: బీజేపీతో జతకట్టిన చంద్రబాబు మతం పేరుతో రాజకీయాలు చేయటం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ పిలుపు మేరకు ఆయన విస్సన్నపేట మండలం రామచంద్రపురం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సతీసమేతంగా ప్రక్షాళన పూజలు చేశారు. స్వామిదాస్ భార్య, జిల్లాపరిషత్తు మాజీ చైర్‌పర్సన్ సుధారాణి, సర్పంచి దేశిరెడ్డి రమ, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, నాయకులు ఎన్‌వి.కుటుంబరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

గుడివాడ ఆర్డీఓగా బాలసుబ్రణ్యం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన బాలసుబ్రమణ్యం బదిలీపై గుడివాడ ఆర్డీఓగా నియమితులైయరు. శనివారం అయన ఆర్‌డివోగా బాధ్యతలను తీసుకున్నారు. స్థానిక మెయిన్‌రోడ్డులోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గుడివాడ ఆర్‌డిఓ బాలసుబ్రహ్మణ్యం దంపతుల ప్రతేక పూజలు చేశారు.

నగరంలో చెన్నై షాపింగ్‌మాల్‌ను ప్రారంభించిన శ్రీలీల

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడ బందర్ రోడ్డులో చెన్నై షాపింగ్ మాల్ నూతన షో రూమ్ ని ప్రారంభించిన హీరోయిన్ శ్రీ లీల మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ లీల మాట్లాడుతూ చెన్నై షాపింగ్ మాల్ నా చేతుల మీదగా ప్రారంభోత్సవం చేయడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. విజయవాడలో చాలా షో రూమ్ లు ప్రారంభించాను,కానీ చెన్నై షాపింగ్ మాల్ ప్రత్యేకతే వేరన్నారు. వీరి వద్ద సారీస్ కలెక్షన్ చాలా బాగుందన్నారు.మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు మాట్లాడుతూ జనార్దన్ చెన్నై షాపింగ్ మాల్ నూతన షో రూమ్ విజయవాడలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక అన్ని శుభ పరిణామాలే అన్నారు.ఇలాంటి షో రూములు పెట్టడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. చెన్నై షాపింగ్ మాల్ అధినేత జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 19 షాపింగ్ మాల్ ప్రారంభించామన్నారు. కస్టమర్ టెస్ట్ కు అనుగుణంగా వస్త్రాలను దగ్గరుండి నేయిస్తున్నామన్నారు. కంచి ,ధర్మవరం ,బెనారస్, ఉప్పాడ ,వివిధ రకాలైన పట్టు వస్త్రాలు అన్ని సరసమైన ధరల్లో లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు చెన్నై షాపింగ్ సందర్శించాలని విజ్ఞప్తి చేశారు.

దళితుల ఐక్యతను కోరిన జాషువ: ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ: కాలంతో పోటీ పడి జీవించే మహాకవి గుర్రం జాషువ అని,ప్రతినిత్యం ప్రజల నాలుకల మీద ప్రతిధ్వనించే జాషువ పద్యాలు ఎప్పుడు చదివినా తాజాగా ఉంటాయని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో జాషువా ఫౌండేషన్ నందిగామ వారి ఆధ్వర్యంలో జాషువా 129వజయంత్యోత్సవంలో తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాషువా అంటే 'గబ్బిలం'

గుర్తొస్తోందని, ఆయన కవిత్వంలో మానవత్వం,సామాజికత, నైతికత, దార్శనికత కనిపిస్తాయన్నారు. జాషువా ఫౌండేషన్, స్నేహ క్లబ్, ఆనంద్ ఎలక్ట్రికల్స్ అండ్ ఈవెంట్స్, సోల్స్ సొసైటీ - జెఏసీ ఫర్ పీపుల్స్ రైట్స్ వారి ఆధ్వర్యంలో కోట శామ్యూల్ రవీంద్రనాథ్ మరియు మందా స్వామిదాసు నిర్వాహకులు నిర్వహించి న ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, స్థానిక కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : ఎస్టీయూ నందివాడ శాఖ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయుల సహకారంతో చేపట్టిన విద్యాసామగ్రి ఎంఈఓ బి.శ్రీనివాసు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల 1,2 తరగతుల విద్యార్థులకు ఎస్‌టియు ఆధ్వర్యంలో పలకలు, పెన్సిళ్లు, బలపాలు పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాల కల్పనకై మూడు దశాబ్దాల క్రితమే ఉద్యమించిన చరిత్ర రాష్ట్రోపాధ్యాయ సంఘ సొంతమన్నారు. సుమారు రూ.15 వేలతో 375 మంది విద్యార్థులకు పంపినీ చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు కె.వి సత్యనారాయణ, బి.జీవనప్రకాష్, ఎన్. సుబ్రహ్మణ్యేశ్వర రావు, తిలక్, సాల్మన్‌రాజు, ఫ్రాన్సిస్, శివపోలయ్య, హరిణి, జ్యోతి, దినేష్, పలువురు హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

భగత్ సింగ్ 117 జయంతి

విశాలాంధ్ర-తిరువూరు: సంకర వీరభద్రరావు కార్యాలయంలో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ మాజీ నాయకులు మాలపాటి ఉదయ్ పూలమాల వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ భారత స్వతంత్ర సమరయోధుడు అని ఉద్యమకారుడని ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాయితాలు జల్లి ప్రజలను చైతన్యపరిచారని విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాలు చాటాడు అని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించకుండా ఉద్యమించాలని ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధి కోసం యువకులు ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని,ఏఐవైఎఫ్ మాజీ నాయకులు తూము కృష్ణయ్య, ఎస్.కె నాగుల్ మీరా,చిలుకూరు వెంకటేశ్వరరావు, కార్పెంటర్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

వేస్ట్ టు ఆర్ట్ పోటీల్లో మొవ్వ జెడ్పీస్కూల్‌కు ప్రథమ స్థానం

విశాలాంధ్ర-కూచిపూడి : వేస్ట్ టు ఆర్ట్ పోటీలను మొవ్వ హైస్కూల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వేస్ట్ మెటీరియల్ నుంచి తయారుచేసిన అంశాలను కూచిపూడి, పెడసనగల్లు, మొవ్వ నిడుమోలు, కాజ, కోసూరు జెడ్పీ హైస్కూల్స్, పెదముత్తేవి పాఠశాలల నుంచి వందకుపైగాఎగ్జిబిట్స్ ప్రదర్శించారు.

కోసూరులో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కోసూరు గ్రామపంచా యతీ పరిధిలో శనివారం సర్పంచ్ పెనుమూడి రమేష్ సూచనలతో కార్యదర్శి ఎం.ఎన్.ఎస్.మూర్తి పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుధ్య పనులు ట్రాక్టర్, జె.సి.పి. సహాయంతో నిర్వహించారు.

రెవెన్యూ సిబ్బంది బదిలీలు

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా మువ్వ మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో అధిక శాతం సిబ్బంది బదిలీ అయ్యారు. ఈ విషయాన్ని తాసిల్దార్ కే మస్తాన్ వెల్లడించారు. తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేస్తున్న సిహెచ్ గోపాల్‌రావు పామర్రుమండలానికి, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కే శ్రీనివాసరావు కొడాలి పి.డి.ఎస్. డి.టీ. గా, బదిలీ అయ్యారు. అలాగేజూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టి ఆర్‌ఐగా ప్రమోషన్ పొంది సుదీర్ఘకాలం విధులు నిర్వహించిన ఈడే విజయలక్ష్మి సీనియర్ అసిస్టెంట్ గా పెడన తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు జూనియర్ అసిస్టెంట్ శామ్యూల్ కోడూరు మండల తాసిల్దార్ కార్యాలయంకుబదిలీ అయ్యారు. వీఆర్వో సైతం పలువురు మండలంలో అంతర్గతబదిలీలుపొందగా మరి కొంతమంది జిల్లాలోని పలు ప్రాంతాలకు బదిలీ అయ్యారు.

మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వాక్‌థాన్

విశాలాంధ్ర-తాడేపల్లి : వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శనివారం సాయంత్రం తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గుండె జబ్బులపై అవగాహన కల్పించేందుకు వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. గుండె వైద్యులు డాక్టర్ ఎన్.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలితో చాలా మంది వ్యక్తులు చాలా చిన్న వయస్సులోనే గుండె జబ్బులతో తమ జీవితాన్ని కోల్పో తున్నట్లు చెప్పారు. ప్రజలలో గుండె జబ్బులపై అవగాహన పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. నడకతోనే మన గుండెకు దీర్ఘాయుషు సాధ్యపడుతుందని అన్నారు. వయస్సుతో నిమిత్తం లేకున్నా ప్రపంచాన్ని చుట్టుముడుతున్న గుండె సంబంధిత వ్యాధులకు శరీర శ్రమ లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. అందుకే నడక, ఈత కొట్టడం, సైక్లింగ్ చేయడం తదితర శారీరక శ్రమల ద్వారా మన గుండెను దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మణిపాల్ హాస్పిటల్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి, డాక్టర్ నర్రా సందీప్, డాక్టర్ దిలీప్, డాక్టర్ లక్ష్మీ నవ్య, డాక్టర్ శ్రీనివాస్ బాబు, డాక్టర్ సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా శనివారం తాడేపల్లి అంబేద్కర్ కాలనీ(యానాదుల కాలనీ) ప్రభుత్వ పాఠశాలలో గుర్రం జాషువా సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ మోహిత్ కుమార్ సిన్హా, ఇన్‌కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ ప్రియాంక ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ తెలుగు సాహితీ లోకంలో గుర్రం జాషువా దిగ్గజ వ్యక్తిగా నిలిచిపోతారని అన్నారు. గుర్రం జాషువా సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు దర్శనపు శామ్యూల్, తుడిమెల్ల వెంకటయ్య, కోశాధికారి చొప్పర బుల్లి బాబు, డైరెక్టర్ పెరికే బాబు, సభ్యులు బూదాల ద్రాక్షావల్లి, సర్వేశ్వర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఏ.రాజకు మారి, ఉపాధ్యాయులు కె.రాంబాబు పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయం

విశాలాంధ్ర-పొన్నూరు: విజయవాడ వరద బాధితులకు సహాయం చేయడానికి ముందు కొచ్చిన పొన్నూరు సెయింటెన్ స్కూలు విద్యార్థులు అందరూ కలసి రూ.2.50 లక్షలు విలువ చేసే నిత్య అవసరాలను పంపిణీ చేసినట్లు స్కూల్ పాఠశాల కరెస్పాండెంట్ సిస్టర్ రినా ఆన్ తెలిపారు. స్కూల్ విద్యార్థులు సేకరించిన నిత్యావసరాలు, దోమ తెరలు, దుప్పట్లు, దుస్తులు విజయవాడలో సింగ్ నగర్ బాధితులకు పంచి పెట్టినట్టు శనివారం తెలిపారు.

నేడు పారేళ్ల రత్తయ్య వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి: ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు పారేళ్ల రత్తయ్య రెండవ వర్ధంతి సభ ఆదివారం ఉదయం 10 గంటలకు మంగళగిరి పట్టణం లోని సీపీఐ కార్యాలయంలో జరుగుతుందని ప్రజానాట్య మండలి నాయకులు కంచర్ల కాశయ్య శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సభకు వివిధ కళ ప్రతినిధులు, నాయకులు, ప్రజానాట్యమండలి నాయకులు, రత్తయ్య అభిమానులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే ఓసీ జారీ చేయం: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరంలో బహుళ అంతస్తు నిర్మాణాలు సెట్ బ్యాక్ పోర్షన్‌లో జనరేటర్లు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టకూడదని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్(ఓసీ) జారీ చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టంచేశారు. స్థానిక ఐపీడీ కాలనీ, బుడంపాడు, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాలను శనివారం కమిషనర్ పరిశీలించారు. సెట్ బ్యాక్, రోడ్‌ల కొలతలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ప్రధానంగా సెట్ బ్యాక్ పోర్షన్‌లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలులేదన్నారు. ర్యాంప్‌లు రోడ్ మీద వరకు రాకూడదని, గ్రీనరీకి కేటాయించిన విధంగా ఉండాలన్నారు. వాచ్‌మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుంచి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ డి.రాంబాబు, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాస్, అసిస్టెంట్ సిటి ప్లానర్ అజయ్ కుమార్, టీపీఎస్‌లు సువర్ణ కుమార్, రసూల్, ఎంహెచ్‌ఓ రామారావు, డీఈఈ శ్రీధర్, ఏఈ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవి శరన్నవరాత్రులు ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అక్టోబర్ 3 నుంచి 12వ తేది వరకు శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జీవీడీఎన్ లీలా కుమార్ శనివారం ఆలయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ఆలయంకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, స్థానిక శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలు అన్ని రోజులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో అలంకరించడం జరుగుతుందన్నారు. వచ్చిన భక్తుల కోసం సాయంత్రం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు పెద్దసంఖ్యలో ఈ ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కుల జనగణన ధర్నా విజయవంతం కోరుతూ కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కుల జన గణన నిర్వహించాలని కోరుతూ కాన్సీరాం వర్ధంతి సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో అక్టోబర్ 9న విజయవాడలో జరగనున్న ధర్నాలో బీసీ ప్రజానీకంతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు, గుంటూరు జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు పిలుపునిచ్చారు. మహా ధర్నా విజయవంతం కోరుతూ శనివారం స్థానిక లాడ్జిసెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కుల జనగణనలో బీసీల జనాభా లెక్కలు తీసి బీసీలకు రాజ్యాంగపరమైన హక్కులు, అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయ కులు తెనాలి ప్రకాష్, డొక్కా జగన్మోహన రావు, ఎస్.బాబురావు, ఓర్సు ప్రేమ రాజు, మణికు మారి, చీరతాన గండ్ల వాసు, మానే పల్లి శ్యామ్, డేవిడ్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ చూపిన మార్గంలో నడవాలి: సీపీఐ

విశాలాంధ్ర-ఈపూరు : దేశ స్వతంత్రం ముఖ్యం నా ప్రాణాలు ముఖ్యం కాదని చెప్పి దేశం కోసం ఉరికంబం ఎక్కిన యోధుడు భగత్ సింగ్ అని, చిన్నతనం నుంచి సమాజ స్థాపన కోసం నవయుగ చక్రవర్తిగా గుర్రం జాషువా పేరుగాంచారని సీపీఐ సీనియర్ నాయకులు ఓట్ల రామారావు, సూరే అప్పారావులు అన్నారు. భగత్ సింగ్ 117 వ జయంతి, మహాకవి గుర్రం జాషువా 128వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో భగత్ సింగ్, మహాకవి గుర్రం జాషువా చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ చరిత్ర నేటి యువత తెలుసుకొని భగత్ సింగ్ మార్గంలో నడవాలని, భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నవ సమాజంలో అణగారిన వర్గాలు ఏ విధంగా చైతన్యం కావాలో తెలిపిన వ్యక్తి జాషువా అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, సానుభూతిపరులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఏపీ దూదేకుల సంక్షేమ సంఘం విరాళం

విశాలాంధ్ర-గుంటూ రు వైద్యం : మంత్రి నారా లోకేష్‌కు ఆంధ్ర ప్రదేశ్ దూదేకుల /నూర్‌బాషా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.2,63,316 విరాళంగా అందించినట్లు రాష్ట్ర టీడీపీ మైనారిటీ జనరల్ సెక్రటరీ షేక్.లాల్ వజీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహమ్మద్, డాక్టర్ బాబన్, రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోస్తాంధ్ర ఏరియా సుభాన్, రాష్ట్ర యువత అధ్యక్షుడు మస్తాన్, సీనియర్ నాయకు గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్సులు ఖాజావలి, ఖాసిం, ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం, గుంటూరు నాయకులు ఆదాం షఫీ, ఖరన్ నాగూర్, మాజీ యూత్ ప్రెసిడెంట్ అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత జాషువా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమసమాజ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా అని అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. శనివారం జాషువా 129వ జయంతి సందర్భంగా స్థానిక నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ అవమానాలు, చీత్కారాలు ఎదుర్కొన్న చోటే సత్కారాలు అందుకున్న మహోన్నతమైన కవి అని కొనియాడారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు పారెపల్లి మాహేష్, కొల్లూరి హనుమంత రావు, కొల్లిపర వెంకటేష్ తదితరులు పాల్గొని జాషువా విగ్రహానికి నివాళులు అర్పించారు.

CHANGE OF NAME

I, **JAIN ANISHA ASHOK** (Old Name), W/o. **Ranka Abhinandan Jain**, Resident of H.No.5-25-28, V J Enclave, Brodipet 3/7 Lane, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my name as **RANKA ANISHA JAIN** (New Name) W/o. **Ranka Abhinandan Jain**. Hereafter my name is known as **RANKA ANISHA JAIN** (New Name) W/o. **Ranka Abhinandan Jain.**

CHANGE OF NAME

I, **PRAJAPAT JUTARAM** (Old Name), S/o. **Prajapath Velji**, Resident of D.No.20-8-45/A, Ganji Bazar, Sangadigunta, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name as **PRAJAPATH JUTA RAM** (New Name) S/o. **Prajapath Velji**. Hereafter my name is known as **PRAJAPATH JUTA RAM** (New Name) S/o. **Prajapath Velji.**

CHANGE OF NAME

I, **PRAJAPAT DINESH** (Old Name), S/o. **Prajapath Juta Ram**, Resident of D.No.20-8-45/A, Ganji Bazar, Sangadigunta, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name as **PRAJAPATH DINESH** (New Name) S/o. **Prajapath Juta Ram**. Hereafter my name is known as **PRAJAPATH DINESH** (New Name) S/o. **Prajapath Juta Ram.**

CHANGE OF NAME

I, **SHAIK KHADER** (Old Name), S/o. **Shaik Subani Saheb**, Resident of Door No.63-27-2747/22, Pragathi Nagar, Old Guntur, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **SHAIK KHADAR BASHA** (New Name) S/o. **Shaik Subani Saheb**. Hereafter my name is known as **SHAIK KHADAR BASHA** (New Name) S/o. **Shaik Subani Saheb.**

KITS AKSHAR INSTITUTE OF TECHNOLOGY
(Formerly Guntur Engineering College)
Approved by AICTE
Affiliated to JNTUK
Accredited with "A" Grade by NAAC
EAPCET Code: KITG
NH-16, Opp. Katuri Medical College, Yanamadala, Guntur - 522 019
M: 99517 13366, 99089 78444, 98669 53399, 90300 89039
website: www.kitsakshar.ac.in

ADMISSION NOTIFICATION FOR MCA

Category-B Seats (Management Seats) are available in MCA-1st year for the A.Y. 2024-25. Applications are invited for NRI / Management quota Seats from eligible candidates for Category-B Seats.

ICET-2022 qualified candidates who have not taken admission in MCA course anywhere so far may attend Spot Admission **on or before 06/10/2024** in the College Campus along with all the Original Certificates, as per the instructions of the Convener, ICET-2024.

Sd/- PRINCIPAL

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన నల్లబోతుల వెంకటస్వామి గారి కుమారుడు నల్లబోతుల శివ శంకర్, డోర్.నెం.20-265, నంబూరు గ్రామం, పెదకాకాని(మం), గుంటూరు జిల్లా వారి అనుమతి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింటు ది.16-03-2012వ సం॥లో దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గుంటూరు సిటీ, నగరాలు, పాండు రంగ నగర్, డోర్.నెం. 11-4-59రు కాపురస్తులై వుండి ప్రస్తుతం హైదరాబాద్ సిటీ, విద్యానగర్, అడికిమెట్ పోచమ్మ బస్తీ, డోర్.నెం.1-9-1091రు కాపురస్తుడు అచ్చుతుని హనుమంతరావు గారి భార్య అచ్చుతుని రాజేశ్వరి వద్ద కొనుగోలుచేసి, పెద కాకాని యస్.ఆర్.ఓ. ఆఫీసులో మా క్లయింటు పేరటికి డాక్యుమెంట్ నెం.1625/2012గా రిజిస్ట్రేషన్ కాబడియున్నది. సదరు రిజిస్ట్రేషన్ కాలమందు అచ్చుతుని రాజేశ్వరి గారు తన పేరిటగల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం.10502/1981 యస్.ఆర్.ఓ.గుంటూరు లింకు డాక్యుమెంటును మా క్లయింటుకు ఇచ్చియున్నారు. మా క్లయింటు ది.27-09-2024న సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ను తీసుకొని పెదకాకాని కెనరాబ్యాంకుకి వెళ్ళి లోను గురించి మాట్లాడి సదరు డాక్యుమెంట్లను పరిశీలించి లోనుకు అప్లై చేసుకోమని చెప్పినారు. మా క్లయింటు బ్యాంకు నుండి బయటకు వచ్చి వాటి జిరాక్స్ తీపించటానికి జిరాక్స్ షాపుకు వెళ్ళి చూడగా సదరు లింకు డాక్యుమెంటు నెం.10502/1981 యస్.ఆర్.ఓ. గుంటూరు కనిపించలేదు. మాక్లయింటు వెంటనే బ్యాంకు వద్దకు వెళ్ళి వెతకగా సదరు డాక్యుమెంటు దొరకలేదు. మాక్లయింటు సదరు డాక్యుమెంటు కొరకు వెతకగా ప్రయోజనం లేదు. కావున యావన్ మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, సదరు డాక్యుమెంటు దొరికిన వారు ఈ క్రిందిఅడ్రస్‌కు ఇవ్వవలసినదిగా కోరుచున్నాము. సదరు డాక్యుమెంట్‌ను ఉపయోగించి ఎవరైనా ఎట్టి లావాదేవీలు జరిపినా అవి అన్నియు చెల్లనేరవు అనియు అట్టి వారిపై మాక్లయింటు జరిపించు అన్ని చర్యలకు బాధ్యులు కాగలరనియు తెలియజేయడమైనది.

పి.వి. కోటేశ్వర రావు, కె. సుబ్బారెడ్డి, అడ్వకేట్లు
5/2 అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9849152301, 9491469665

శునకాలకు టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-ఈపూరు : కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఈపూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. శనివారం ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా ఈపూరు ప్రాంతీయ పశు వైద్యశాల వద్ద కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి టీకా కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఇండ్లల్లో పెంచుకొనే కుక్కలకు తప్పనిసరిగా క్రమపద్ధతిలో టీకాలు వేయించాలని, రేబీస్ సోకిన పిచ్చి కుక్క, ఇతర కుక్కల నుంచి వ్యాధి ఏవిధంగా వస్తుంది, కుక్కలు కరవకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఒకవేళ కరిచినచో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో ఈపూరులో సుమారు 50 కుక్కలకు ఉచిత టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, కుక్కల యజమానులు పాల్గొన్నారు.

పారా గోపయ్య స్మారక ప్రతిభ పురస్కారాల పంపిణీ

విశాలాంధ్ర-శావల్యాపురం : విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని నరసరావుపేట డీఎస్పీ కొమ్మనబోయిన నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని వేల్పూరు జడ్పీ పాఠశాలలో పారా గోపయ్య జ్ఞాపకార్థం స్మారక ప్రతిభ పురస్కారాలను శనివారం పారా సరోజిని, వారి కుటుంబ సభ్యులు విద్యార్థులకు అందజేశారు. ముందుగా పారా గోపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఎవరు కూడా ద్విచక్ర వాహనాలను వినియోగించరాదని తెలిపారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషితో మండలంలోనే ఉత్తమ ఫలితాలు సాధించారని కొనియాడారు. అనంతరం 10, 7వ తరగతిల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థు లకు నగదుతో పాటు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పారా హైమావతి, హెచ్ఎం షేక్ మాబు సుబాని, ఎస్ఎంసీ చైర్మన్ దన్నవరపు శ్రీనివాసరావు, పారా సరోజిని, బీరం సుందరరావు, బీరం నాగేశ్వరరావు, గ్రామపెద్దలు బొల్లా బ్రహ్మానందం, బొల్లా పేరయ్య, సంద్రపాటి చలపతిరావు, ఎస్సై లేళ్ళ లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-నూజెండ్ల : పరిశుభ్రవంతమైన సమాజం, ఆరోగ్యవంతమైన జీవితం కోసం స్వచ్ఛత హీ సేవ శ్రమదానం ప్రతిఒక్కరి బాధ్యత అని పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి అన్నారు. మండల కేంద్రం నూజెండ్లలో సర్పంచ్ వీర్ల వెంకటస్వామి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో స్వచ్ఛత హి సేవ, స్వర్ణాంధ్ర 2047, వ్యర్థ పదార్థాల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణం, గ్రే వాటర్ మేనేజ్‌మెంట్ అభివృద్ధి మొదలగు వాటిపై చర్చించారని తెలిపారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విన్యాసమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ సీడీపీఓ అనురాధ ఆదేశాల మేరకు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. నేటి సమాజంలో గర్భిణీ మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు భాగంగా ఆకుకూరలు, చిరుధాన్యాలు, గురించి వివరించారు. అనంతరం కస్తూరి బాయ్ గాంధీ విద్యాలయం లో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, కేజీబీవీ స్పెషలాఫీసర్ ఉషా రాణి, అంగన్‌వాడీ కార్య కర్తలు, వాణి, పద్మావతి, లక్ష్మీ రాజ్యం, అంజలి, అనురాధ, నాగవల్లి, శకుంతల, ప్రసన్న పాల్గొన్నారు.

భగత్ సింగ్, గుర్రం జాషువా ఆశయాల సాధనకు

యువత ముందుకు సాగాలి

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ: కుల మత వర్ణ వివక్షలను తన కలం అనే ఆయుధంతో ఖండ ఖండాలుగా దునుమాడిన మహాకవి గుర్రం జాషువా, స్వాతంత్ర్య ఉద్యమంలో తెల్ల దొరలను ఈ దేశం నుండి తరిమికొట్టే మహోద్యమంలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన సర్దార్ భగత్ సింగ్ జయంతి కార్యక్రమాలు యువత దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకొంటున్నారని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. అతి పిన్న వయసులో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి ఎందరో త్యాగధనులు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించారని అన్నారు. సర్దార్ భగత్ సింగ్ 129వ జయంతిని ఈ రోజున దేశవ్యాప్తంగా యువత జరుపుకుంటున్నారని అన్నారు. భగత్ సింగ్ స్వాతంత్ర్య ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందుటకు ఢిల్లీ అసెంబ్లీ హాలులో రెండు పొగ బాంబులు విసిరారు. తద్వారా భగత్ సింగ్, బటుకేశ్వర దత్తులు కోరుకున్నట్లే దట్టంగా పొగ వ్యాపించింది. అక్కడి నుండి వారు పారిపోవుటకు అవకాశం ఉన్నా కూడా ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ లాంగ్ లీవ్ ద రెవల్యూషన్ అంటూ కరపత్రాలు విసిరారు. అక్కడికి వచ్చిన పోలీసులు వారిద్దరిని అరెస్టు చేశారు. సాండర్స్ హత్య కేసు, అసెంబ్లీలో బాంబు దాడి, సహరాన్పూర్ లో బాంబు తయారీ ఫ్యాక్టరీ కేసులు మోపబడి భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ మరో 21 మంది పై హత్యా భియోగాలు మోపబడ్డాయి. తెల్లదొరల కోర్టుల విచారణ అనంతరం మార్చి 23 1931 లాహోర్ సెంట్రల్ జైల్లో ఉరితీశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన ఉరికి ముందు ఏదైనా కోరుకోమని జైలు అధికారులు అడిగినప్పుడు ఎలాంటి కోరికలు లేవని దేశం కోసం ప్రాణాలర్పించటం నాకు చాలా సంతోషంగా ఉందని తన మాటగా ఆయన చెప్పడాన్ని భారతదేశ యువతరం పులకించిపోయింది. ఏ ఆశయాల కోసమైతే వారు ప్రాణత్యాగాలు చేశారో ఆ ఆశయాలు దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలు కార్మికులు కష్టజీవులు రైతులకు నేటికీ వాపోయారు. కేవలం మూడు శాతం మంది బడా కుబేరులు దేశంలోని 90 శాతం కష్టజీవుల శ్రమజీవుల కష్టాన్ని దోచుకుంటున్నారని దానికి నేటి పాలకులు చట్టాలు కేంద్ర ప్రభుత్వం ఊతమిస్తోందని ఆయన విమర్శించారు.

సీపీఐ ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి..

మహాకవి కవి కోకిల గుర్రం జాషువా నాటి ఉమ్మడి గుంటూరు జిల్లా నేటి పల్నాడు జిల్లాలోని వినుకొండ ప్రాంతం చాట్రగడ్డపాడు నివాసిగా పెరిగి పెద్దవాడై ఉన్నత విద్యలను అభ్యసించారు. ఆనాటి గ్రామీణ ప్రాంత వర్ణ కుల వివక్షలను అవమానాలను ఎదుర్కొంటూ తీవ్రమైన ఆవేదనతో తన కలం అనే ఖడ్గముతో వర్ణ,కుల వివక్ష పై అనేక కవితలతో ప్రజలను చైతన్యపరచి పోరాడారని ఆయన అన్నారు. అటువంటి మహాకవి కలలుగన్న స్వరాజ్యం సమ సమాజం కులమత వర్ణ వివక్ష అంతరాలు లేని భారతదేశం కోసం ఆయన అనేక ఇబ్బందులను అవమానాలను భరించి ముందుకు సాగిపోయారని అటువంటి మహాత్ముల త్యాగాలకు వారి ఆశయాల సాధనకు నేటి యువత నేటి ప్రజానీకం కట్టుబడి ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బోదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సీపీఐ నాయకులు ఆర్.వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, షేక్ కిషోర్, కె.మల్లికార్జున, సోమవరపు దావీదు, ధూపాటి మార్కు, కత్తి నవీన్, షేక్ మస్తాన్, జల్లి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, కామేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలను దెబ్బతీసిన జగన్‌కు శిక్ష తప్పదు

విశాలాంధ్ర-వినుకొండ: ఎంతో పవిత్రమైన తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ చేశారు కాబట్టే సాక్షాత్తు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ముందు నిలబడే ధైర్యం లేక తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని శనేశ్వర ఆలయంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, లీలావతి దంపతులు హోమం నిర్వహించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో పట్టిన శనిని ప్రజలు వదిలించారని, మిగిలిన మలినాలు పోవటానికి శనేశ్వరాలయంలో పూజలు చేశామన్నారు. లడ్డు ప్రసాదంలో కల్తీ చేసిన జగన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పకుండా కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయటం దుర్మార్గమన్నారు. వెంకటేశ్వర స్వామి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చి వెళ్లమంటే జగన్ రెడ్డి తిరస్కరించటం సబబు కాదన్నారు. సనాతన సాంప్రదాయాలను ఎవరైనా గౌరవించాల్సిందేనన్నారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని, ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ ఎస్టీలపై తప్పుడు కేసులు బనాయించడమే కాక, దాడులు చేయించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. చర్చి పాస్టర్లకు జీతాలు ఇస్తానని జగన్

రామలింగేశ్వర స్వామిని మోసం చేసిన బొల్లా: జీవీ

మోసం చేశాడని విమర్శించారు. వినుకొండలో బొల్లా బ్రహ్మనాయుడు శ్రీ రామలింగేశ్వర స్వామిని మోసం చేశాడని ఎద్దేవా చేశారు. రాజకీయ స్వార్థం కోసం, వ్యక్తిగత ఆస్తుల విలువలను పెంచుకుని రియల్ ఎస్టేట్ చేసుకునేందుకు దేవుడి పేరుతో ప్రజలను మోసం చేశాడని, పుర ప్రజల మౌలిక వస్తువులకు ఖర్చు చేయాల్సిన కోట్లాది రూపాయలు తీసుకువెళ్లి తన ఆస్తులు చుట్టూ సిసి రోడ్లు వేసుకొని బొల్లా ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. లడ్డు కల్తీని సమర్థిస్తూ నేడు బ్రహ్మనాయుడు ఆలయాల్లో పూజలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నిశంకర్రావు శ్రీనివాసరావు, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక లయోలా హైస్కూల్‌లో 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఆంధ్ర 17 బాల బాలికలకు ఫుట్బాల్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమయ్యాయని స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. ఈ పోటీలను స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను చూపి జాతీయ పోటీలకు ఎంపిక అవ్వాలని సూచించారు. జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశీను రాయల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలు వినుకొండ పట్టణంలో నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ టోర్నమెంట్ లో 13 ఉమ్మడి జిల్లాల నుండి 520 మంది క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్. ఫాదర్. జ్ఞానదేవన్, హెచ్ ఎం. రవిఫాదర్ ఎంఈఓ. జాఫర్ల మున్సిపల్ కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్, లు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పి.ఎలమంద, వైవి చిరంజీవి రావు %=%. రాధాకృష్ణమూర్తి, జి. వీరాంజనేయులు, కే. రాజేష్, ఎం వి. సుబ్బారావు, బి. ఏడుకొండలు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ ఖాదర్ మస్తాన్, బి. శ్రీనివాసరావు, జోన్ వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. అబ్జర్వర్‌గా డాక్టర్ ప్రభాకర్ రావు చిత్తూరు జిల్లా వారు నిర్వహించారు.

దేవాలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక శనీశ్వర దేవాలయంలో శనివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నిశంకర్ శ్రీనివాస్ రావు, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

P.N.C & K.R COLLEGE OF P.G COURSES

Palnadu Road, **NARASARAOPET**. Palnadu Dist - 522 601.

Cell : **7993387917, 9848484202, 9849820297, www.pnckr.com.**

ADMISSION NOTIFICATION FOR SPOT/"CATEGORY-B" IN M.C.A. & M.B.A. FOR 2024-2025

Applications are invited for **MCA & MBA** programmes left over seats **under Spot Admissions / Category "B"(Management Quota)** for the academic year 2024-2025

Sl.No.	Course	Intake	"B" Category Seats (30%)
1	M.C.A	120	36
2	M.B.A	60	18

Applications can be download from our College website **www.pnckr.com** (or) directly obtained from the college administrative office at Narasaraopet, free of cost on all working days. The last date for submission of filled in applications are **05-10-2024(Saturday).** The eligibility for admission will be as per the Government Order.

The Processing Fee for APICET Qualified Candidates is Rs.1200/- and Not Qualified Candidates is Rs.1600/-

Place : Narasaraopet
Date :28-09-2024

- Dr. M.Prem Chand, M.D., D.M.
Secretary & Correspondent

ప్రకటన

నా క్లయింటు పల్నాడు జిల్లా, వినుకొండ పట్టణ కాపురస్తులు **గుడిపాటి రామసుబ్బారావు కుమారుడు కోటేశ్వరరావు** అందించిన సమాచారము ప్రకారము యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు తండ్రిగారైన **గుడిపాటి రామసుబ్బారావు** వినుకొండ మునిసిపల్ పరిధిలో బ్లాకు నెం. **22,** డోర్ నెం. **20**లో **62.0** చ.గలు **ఖాళీ స్థలమును** ది.**06-04-1990**న రంగు కృష్ణమాచారి వలన విక్రయ దస్తావేజు ద్వారా పొంది వినుకొండ **యస్.ఆర్. ఓలో** ద.నెం.**506/ 1990**గా రిజిష్టరు చేయించుకొనియున్నారు. నా క్లయింటు తండ్రి గారు **గుడిపాటి రామసుబ్బారావు** గారు తన అవసాన కాలమందు నా క్లయింటు పేరున పై ఆస్తి గురించి వీలునామా వ్రాసి వినుకొండ యస్.ఆర్.ఓ నందు ద.నెం.**16/2005**గా ది.**23-03-2005**న చెందజేసియున్నారు. ది.**10-02-2013**న నా క్లయింటు తండ్రిగారైన **గుడిపాటి రామసుబ్బారావు** మరణించియున్నారు. అప్పటి నుండి నా క్లయింటు ఈ ఆస్తిని సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించు చున్నారు. ది. **28-09-2024** నా క్లయింటు వినుకొండ పట్టణంలో ఆర్.టీ.సి బస్టాండ్ నందు నా క్లయింటు తండ్రి గారి పేరున రిజిష్టరు అయిన ఒరిజినల్ ద.నెం. **506/1990**ను పోగట్టుకొనియున్నారు. చుట్టు ప్రక్కల ఎంత వెతికినను సదరు దస్తావేజు దొరికియుండలేదు.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై ఒరిజినల్ ద.నెం.**506/1990** ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకి అందజేయవలసినదిగా కోరడమైనది.

యలవర్తి శ్రీనివాసరావు, న్యాయవాది
ఇండియన్ బ్యాంక్ వెనుక, కొత్తపేట,
వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా
సెల్ నెం. **9440835056**
స్థలం: వినుకొండ, తేది: **28-09-2024**

పీవీ సురేష్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణానికి చెందిన, అందరికీ ఆప్తుడైన సమాజ సేవకుడు, రక్తదాత, బెస్ట్ సోషల్ యాక్టివ్ వర్కర్ అవార్డు గ్రహీత పీవీ సురేష్ బాబుకు ప్రతిష్టాత్మక వరల్డ్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ (డబ్ల్యూహెచ్ఆర్ పిసి) వారిచే ఢిల్లీ లోని అశోక హెూటల్ నందు శనివారం గౌరవ డాక్టరేట్‌ను కేంద్ర మాజీ మంత్రి షహనాజ్ హుస్సేన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ దేశాల హై కమీషనర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణం లోని ప్రముఖులు, మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర-పొన్నూరు: ప్రభుత్వం పేదలకు ఇచ్చిన కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సారథ్యంలో కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. శనివారం టిట్కో గృహాల వద్ద ఏర్పాటుచేసిన 'మన ఇల్లు మన గౌరవం' గ్రామ సభలో మాట్లాడారు. అమృత పథకం లబ్ధిదారులు మార్చి 31 లోగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. కూటమి శ్రేణులు కార్యక్రమంలో మాట్లాడారు.

ముగిసిన అంతర్యుద్ధ్ స్పోర్ట్స్ ఫెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి : ఎన్నారైలో మెడికల్ కాలేజ్ ఆవరణలో అంతర్యుద్ధ్ స్పోర్ట్స్ ఫెస్ట్ విజయవంతంగా ముగిసింది. అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. పీజీ విద్యార్థుల గ్రూప్ ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలువగా, ట్రోఫీని ప్రమాదవశాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జనరల్ సర్జరీ పీజీ విద్యార్థి డాక్టర్ పవన్‌కి అంకితం చేశారు. క్రీడలు మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా వక్తలు అన్నారు. విన్నర్స్, రన్నర్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ, ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రబోధ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, పీడీ గురునాధం, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు నగర పంచాయతీ సమావేశం

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం ఈ నెల 30న జరుగుతుందని చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ, కమిషనర్ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటో సచివాలయంలో నిర్వహించే సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరుకావాలని కోరారు.

'ప్రజల హృదయాల్లో జాషువా చిరస్థాయిగా నిలిచిపోతారు'

విశాలాంధ్ర-తెనాలి : సమాజ స్థితి గతులను ప్రభావితం చేస్తూ ఆ సామాజిక రుగ్మతలను రూపుమాపుట కొరకు తన జీవితాన్నే ధారపోసి "విశ్వనరుడను నేను" అని సగర్వంగా చాటిన నాటి నుండి నేటి వరకు రచనలు ఉన్నంతకాలం గుఱ్ఱం జాషువా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని వివేక సర్వీస్ సొసైటి బాపట్ల జిల్లా చీరాల వాసి సాహితీ విమర్శకులు అంబటి మురళీకృష్ణ నివాళులర్పించారు. తెనాలి కొత్తపేట దేవభక్తుని బాపేశ్వరరావు మెమోరియల్ పెన్షనర్ హాలులో గుర్రం జాషువ విజ్ఞాన సమితి, తెనాలి ఆధ్వర్యంలో జరిగిన జాషువా 129వ జయంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు పినపాటి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఆయన కవిగా లెక్కలేనన్ని రచనలు చేశారని తెలుగు భాషా సంస్కృతికి ప్రతినిధి అని ఆయన బాటలో నేటితరం రచనలు చేసి ముందుకు సాగాలని అన్నారు. జాషువా పద్యాలు పండితులే గాక పామరులు కూడా అలవోకగా పాడగలగడం జాషువా గొప్పతనానికి నిదర్శనమన్నారు. గుఱ్ఱం జాషువా జీవితాన్నే సాహిత్యంగా మలిచారని చెప్పారు. దేశంలో కులమతాలకు అసమానతలపైన తన కవిత్వం ద్వారా పోరాటం చేసిన పోరాట యోధుడు పద్మభూషణ్ గుర్రం జాషువా అన్నారు. నేటి సమాజానికి జాషువా కవిత్వం అవసరమని యువత ఆయన రచనలను అధ్యయనం చేసి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. సాంప్రదాయమైన చందోబద్ధమైన కవిత్వాన్ని అందించి మహోన్నతుడు జాషువా అని ఆయన్ను అందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సభలో ఆచార్య నాగార్జున యూనివర్సిటి విశ్రాంత అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి.రాజగోపాల్, అడ్వకేట్ ఇందుపల్లి రాజారాం, కనపర్తి బాబూరావు, గరికపాటి సుబ్బారావు, శరత్ వెంకయ్య, ఐనాల మల్లేశ్వరరావులు ఆయన జీవిత విశేషాలను వివరించారు. సభా ప్రారంభానికి ముందు కళాకారులు బెజ్జంకి నాగమణి ఆయన రాసిన పద్యాలను మృదుమధురంగా గానం చేశారు. ఆమెతో పాటు గాయకులు సిహెచ్ యోహాన్ సంగీత దర్శకత్వంలో పాటలు, పద్యాలు పాడి ప్రేక్షకులను అలరించారు. అనంతరం తెనాలి బస్టాండ్ దగ్గర వున్న విశ్వనరుడు, నవయుగ కవి చక్రవర్తి, మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి న్యాయవాది ఇందుపల్లి రాజారాం, కొండముది రమేష్‌బాబు, వేజెండ్ల రత్నం, సుద్దపల్లి మురళీధర్, సిహెచ్. భాస్కరరావు, ఐనాల మల్లేశ్వరరావు, బొల్లిముంత కృష్ణ తదితరులు పూలమాలలు వేసి జోహార్లర్పించారు.

ఆలయంలో వైసీపీ నాయకుల పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: తిరుపతి లడ్డూ పవిత్రతను అపవిత్రం చేసిన క్రమంలో... చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని వెంకటేశ్వరస్వామిని ప్రార్థించేందుకు, వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల తిరుపతికి వెళ్ళేందుకు నిర్ణయించడం జరిగింది. కాని జరిగిన పరిణామాల దృష్ట్యా ఒకపక్క శాంతిభద్రతల సమస్య, మరోపక్క డిక్లరేషన్‌కు సంబంధించి కావాలనే రచ్చ చేయడం మంచిది కాదని వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడుకు సద్బుద్ధి ప్రసాదించాలని, రాష్ట్రం బాగుండాలని, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాముఖ్యత, తిరుపతి లడ్డు విశిష్టత మరింత ముందుకు తీసుకువెళ్ళి భక్తుల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించేందుకు శనివారం వినుకొండ పట్టణంలోని శ్రీ కృష్ణ దేవాలయంలో బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి. గౌతమ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మీడియాతో మాట్లాడారు. లడ్డు తయారీకి వాడే నెయ్యిలో కల్తీ జరిగిందని అనడం దానికి వారి అనుచరులు పదే పదే ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం తప్ప అక్కడ ఏ విధమైన కల్తీ జరగలేదని కూటమి ప్రభుత్వం నియమించిన ఈ.ఓ. చెప్పారన్నారు. ఈ విషయాన్ని కావాలనే కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయం లబ్ది పొందాలని చూస్తున్నారని, అసలు దేవుడిని దర్శించుకోవడానికి ఆంక్షలు ఏంటని ప్రశ్నిచారు. రాజకీయం లబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పకడ్బందీగా పెన్షన్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: అక్టోబర్ 1వ తేదీన జిల్లాలో పకడ్బందీగా పెన్షన్ల పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ, కార్యక్రమం గురించి డిఆర్డిఏ పిడి, డిపిఓ, మండల ప్రత్యేక అధికారుల తో శనివారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీన ఉదయం 5 గంటలకు జిల్లాలో పెన్షన్ల పంపిణీ మొదలుపెట్టాలన్నారు. పెన్షన్ మొత్తానికి సంబంధించి బ్యాంకుల్లో నగదును అందుబాటులో పెట్టుకోవాలని, సంబంధిత అధికారులు ముందుగానే పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసుకు పెన్షన్ పంపిణీ చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. సకాలంలో పెన్షన్ల పంపిణీ చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో అధికారులు పెన్షన్ల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు.

జాషువా స్వగృహ సందర్శన యాత్ర

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాషువా జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, గుంటూరు జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు నుంచి సంఘ సభ్యులు వినుకొండలోని జాషువా స్వగృహనికి శనివారం యాత్రగా బయలుదేరి వెళ్లి వారి స్వగృహం సందర్శించారు. వారు నడయాడిన నేలపై వారి జయంతి సందర్భంగా నడయాడటం పూర్వజన్మ సుకృతమని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ సి.భవానిదేవి తెలియచేశారు. గ్రామస్తులతో జాషువా సాహిత్యం గురించి ముచ్చటించారు. ఈ యాత్రలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షులు కేజే రమేష్, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, కార్యదర్శి ఎస్ఎం సుభాని, కోశాధికారి నానా, సహాయ కార్యదర్శి ప్రత్తిపాటి సుభాషిణి, సభ్యులు కొణతం నాగేశ్వరరావు, వశిష్ఠ సోమేపల్లి పాల్గొన్నారు. అనంతరం జాషువా కళా ప్రాంగణంలో జరిగిన కవి సమ్మేళనాన్ని డాక్టర్ సి.భవాని దేవి ప్రారంభించగా కవులు తమ కవితా గానం చేసి సభికులను రంజింపచేసారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-తాడికొండ : గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ తోకల సరోజిని కోరారు. తాడికొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం మన ఇల్లు.... మన గౌరవం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, వైసీపీలకు చెందిన ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధిపై చర్చించారు. పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. గ్రామ అవసరాలను గుర్తించి అధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు ఎల్ఐసీ కాలనీలోని విజ్ఞాన్ పాఠశాల పదవ తరగతి విద్యార్థినీలు ప్రతిభ కనబరిచి కోకో పోటీల్లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ నెల 22 నుంచి 25వ తేది వరకు హైదరాబాద్, బాచుపల్లిలోని వల్లూరుపల్లి రత్తయ్య సీతమ్మ విజ్ఞాన్ జ్యోతి స్కూల్లో జరిగిన సీబీఎస్ఈ రీజినల్ చాంపియన్‌షిప్ కోకో టోర్నమెంట్‌లో విజ్ఞాన్ విద్యార్థులు పాల్గొని మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విద్యార్థులను విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, పీఈటీ ఆనంద్ అభినందించారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర-మాచర్ల: ప్రభుత్వం నుండి మంజూరైన గృహాలను 2025 మార్చి 25 లోపు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ రాయితీ లభిస్తుందని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, స్పెషల్ ఆఫీసర్ గబ్రూ నాయక్ అన్నారు. మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలో 21 లేఅవుట్ లు ఉన్నాయని, వాటిలో 4,8,11 మందికి ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికి వాటిలో 845 ఇల్లు మాత్రమే చివరి దశకు చేరుకున్నాయన్నారు. మిగతా లబ్ధిదారులు 2025 మార్చి 25వ తేదీలోపు పూర్తి చేసుకోవాలని, కాలయాపన చేస్తే ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలు రావని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ బాలాజీ నాయక్, కమిషనర్ నాగేశ్వరరావు, మెప్మా అధికారి సుబ్బారావు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ సబ్సిడీ పథకాలు పొందాలి

లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ మహిపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ పథకాలను అర్హులైన పేదలు పొందాలని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ మహిపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్రీయ మహాజన సమితి (ఆర్ఎంఎస్)వ్యవస్థాపక అధ్యక్షులు కంభం ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న మదర్‌థెరీస్సా కమ్యూనిటీ హాలు నందు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు గురించి అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా నిరంకుశత్వంతో.. నిర్ధాక్షిణ్యంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌రెడ్డి రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్సిడీ రుణాలు, దళితులకు సంబంధించి రద్దయిన 27 సంక్షేమ పథకాలు గురించి చర్చించారు. అనంతరం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ బ్యాంక్ అకౌంట్ ఉండాలన్నారు. ఓపెన్ చేసిన అకౌంట్‌కు ఇన్సూరెన్స్ లింకై ఉండేలా చూసుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన (పీఎంఎస్‌బీఐ), ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన అనే రెండు రకాల స్కీమ్స్ కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ స్కీమ్స్ ప్రవేశపెట్టి 10 సంవత్సరాలు అయ్యిందని, కానీ మన జనాభాలో కేవలం 40శాతం మంది మాత్రమే ఈ పథకాలకు అర్హులై ఉన్నట్లు తెలిపారు. 18 నుంచి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద రూ.436 స్కీమ్ తీసుకోవాలని, అలా చేసుకుంటే ప్రమాదవ శాత్తు గానీ.. సహజంగా గానీ మరణిస్తే వారి నామినీకి రూ.4 లక్షలు వస్తాయని, అలాగే 18 నుంచి 70 సంవత్సరాలు వయస్సు ఉన్న వారు ఎవరికైనా ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన స్కీమ్ వర్తిస్తుందని, ఈ స్కీమ్ కింద సంవత్సరానికి రూ.20 కడితే కట్టిన వ్యక్తి చనిపోతే నామినీకి రూ.2లక్షలు.. అదేవిధంగా యూనియన్ బ్యాంక్‌లో ఈ స్కీమ్ కింద అకౌంట్ ఉంది ప్రీమియం కింద రూ.430 కడితే ఆ అకౌంట్‌దారుడు ప్రమాదవ శాత్తు మరణిస్తే రూ.30 లక్షలు వస్తాయని పేర్కొన్నారు. కంభం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ కార్మిక శాఖను మాజీ సీఎం వైఎస్ జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (ఏసీఎల్)లక్ష్మి, హైకోర్టు న్యాయవాది చందోలు శోభారాణి, ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కోపూరి శ్రీలక్ష్మి, దాసరి ప్రవీణ్ కుమార్, పిల్లి రాంబాబు, కంతేటి కోటేశ్వర రావు, కంభంపాటి వెంగళరావు, గొల్లపూడి జోజిబాబు, పందిపాటి ఆశోక్‌కుమార్, బండి అమర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఘనంగా భగత్ సింగ్ జయంతి

విశాలాంధ్ర-మంగళగిరి : భారత స్వతంత్ర సమరయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచిన ధీరుడు, చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం తెల్లదొరలతో పోరాడిన ధీరుడు సర్దార్ భగత్ సింగ్ అని ఏఐవైఎఫ్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు జాలాది నవీన్ అన్నారు. భగత్ సింగ్ 117వ జయంతిని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి జాలాది నవీన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే చండ్ర రాజేశ్వరరావు విగ్రహానికి, చిన్ని పిచ్చయ్య విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు అళ్ళమూడి హనోక్ బాబు, గోపి, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి అభినందన పత్రం అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల్లో ఉత్తమ సేవలందించిన మంగళగిరి రూరల్ ఎస్సై సీహెచ్ వెంకట్‌కు అభినందన పత్రంను శనివారం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సైతం విధులు నిర్వహించి, ప్రజలను, వాహనదారులను అప్రమత్తం చేయటంలో ఎంతగానో కృషి చేసి, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉత్తమ సేవలను అందించినందుకు గాను మంగళగిరి రూరల్ ఎస్సై సీహెచ్ వెంకట్‌కు గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అభినందన పత్రంను అందజేశారు.

వైసీపీ శ్రేణుల పూజలు

విశాలాంధ్ర-దాచేపల్లి: స్థానిక వైసీపీ శ్రేణులు శనివారం కొత్త బజారులోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న కూటమి నేతల మనసుల్లో ఉన్న మలినాన్ని తొలగించాలని కోరుతూ ఈ పూజలు చేసినట్లు ఎంపీపీ కందుల జాను, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోట కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాకవి జాషువా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పుట్టుకతో దళితుడై, కృషితో కలిశేఖరుడై నవయుగ కవి చక్రవర్తి అయి తన కవితా యాత్ర విజయకేతనాన్ని తెలుగు సాహితీ గగనంలో ఉవ్వెత్తున ఎగరేసిన విశ్వ మానవుడు గుర్రం జాషువా అని సాహితీవేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాజన్న మాష్టారు, చంద్రయ్య, పింగళి భాగ్యలక్ష్మీ, డాక్టర్ సురేష్‌కుమార్, బిళ్ళా అశోక్ తదితరులు ఉన్నారు.

జాషువా కవితలే స్ఫూర్తి : ఆళ్ల

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నవయుగ కవి, దళిత వర్గ జ్వాలా దీప్తి, విశ్వనరుడు గుర్రం జాషువా కవితలే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు స్ఫూర్తి అని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శనివారం గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా నగరంపాలెం లోని అయన విగ్రహానికి జనసేన డివిజన్ అధ్యక్షులు దళవాయి కిషోర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. జనసేన జిల్లా నాయకులు కాటూరి శ్రీనివాస్ మాస్టారు, భూషయ్య, డివిజన్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు, మాదాసు శేఖర్, కదిరి సంజీవ్, జడా సురేష్, షేక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

సామాజిక ప్రయోజనమే 'జాషువా' కవిత్వ ఆశయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామాజిక ప్రయోజనం కోసమే మహాకవి గుర్రం జాషువా కవిత్వం రాశాడని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. మహాకవి గుర్రం జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని జాషువా కళాపీఠం ఆధ్వర్యంలో నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి పూల మాలలు అలంకరించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా కులం రీత్యా అనేక అవమానాలు ఎదుర్కొన్నా కుంగిపోలేదని కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని తిరగబడ్డారన్నారు. ఛీత్కారాలు ఎదురైన చోటే ఏ కవికీ జరగనన్ని సత్కారాలు పొందాడని గుర్తు చేశారు. తిరుపతి వేంకట కవుల్లో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి జాషువా కాలికి గండపెండేరం తొడిగారన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ జాషువా 129వ జయంతి జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ, నవయుగ కవి చక్రవర్తి తదితర బిరుదులు, పురస్కారాలు ఎన్నో ఆయ నను వరించినట్లు చెప్పారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ నగరంలో జాషువా భవన్, జాషువా సమాధి సుందరీకరణ పనులు గత జగన్ ప్రభుత్వంలో ఎక్కడికక్కడ నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిలిచిన పనులను పూర్తి చేసి మహాకవి జాషువాకి నివాళు లర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పుసులూరి విజయ్ కుమార్, హైకోర్టు న్యాయవాది చందవోలు శోభారాణి, కాపు నాయకులు మాదా రాధా, జిలానీ, రాజపుత్ర సత్యంసింగ్, మెరిగల మణికుమార్, సంఘ సేవకులు బత్తుల కోటేశ్వరరావు, శంకూరి రాజా రావు, పొగల్ల ప్రకాష్, ఎంజె జెఎస్ అధ్యక్షులు పినపాటి మోహనరావు, గద్దం ఎలీషా, దాసరి జాన్‌బాబు, ప్రజా సంఘా ల నాయకులు నల్లపు నీలాంబరం, ప్రముఖ న్యాయవాది వైకె, వీరమణి, పద్య గాయకులు బాబూరావు, చంద్రపాల్, హార్మోనిస్ట్ సలీంబాబు పాల్గొన్నారు.

నేటి యువతకు భగత్‌సింగ్ స్ఫూర్తి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: భగత్‌సింగ్ భారత జాతికి స్ఫూర్తి ప్రదాత అని, ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శమని సీపీఐ ఏరియా ఇన్‌ఛార్జి కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ చెప్పారు. సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతిని సీపీఐ కార్యాలయంలో శనివారం ఏఐఎస్ ఎఫ్, ఏఐవైఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతకు ప్రతి ఒక్కరి గుండెను తట్టిలేపేలా యువజన పోరాట నాయకులు యువ విద్యార్థులు కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశస్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన పోరాటాలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరు రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబు రావు, సీపీఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, సుంకర రత్తయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నియోజక వర్గ నాయకులు కట్టా రాజేష్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు తోట నరసమ్మ, షేక్ జాన్బి, నాగేశ్వరరావు, పి గోపిచంద్, ఎ.మనోహర్, ఎ శ్రీనివాస్, ఎం సాయి నాయక్, ఎం మధు, హేమంత్, రత్తయ్య, యాసిన్, జగదీష్, బి భగత్ సింగ్, తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు.

జాషువాకు వైసీపీ నివాళి

విశాలాంధ్ర-వినుకొండ: ఆత్మవి శ్వాసం, అకుంఠిత దీక్షతో కవితాగర్జన చేసి అనంతమైన కావ్య జగత్తుకు సృష్టికర్త కవి యేసని చాటిన మహానుభావుడు గుర్రం జాషువా. సమాజంలోని అసమానతలను తన కవితా ఖడ్గంతో దునుమాడిన "నవ యుగ కవిచక్రవర్తి" జాషువా తను కోరుకున్న సమాజం కొరకు తన కవితా శక్తిని ధారపోసి, దళితవ్యధలను "గబ్బిలమై" ప్రపంచానికి చాటి, సాహిత్యలోకాన్ని "కవికోకిల"గా పరవసింపజేసి సమాజం లోని అస్పృశ్యతాసంకెళ్ళను తెంచి "మడమ తిప్పని ఆంధ్రుడును" అంటూ విశ్వనరుడు అయ్యాడు. అంతటి జాషువా 129వ జయంతి సందర్భంగా ఆయనని స్మరించుకుంటూ వినుకొండ పట్టణం లోని వైసీపీ కార్యాలయంలో అయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, వైసీపీ (టి.యు.సి) పి.గౌతమ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నూరి ఫాతిమా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదంపై టీడీపీ చేస్తున్న అసత్య ప్రచారానికి నిరసనగా వైఎస్ఆర్‌సీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మణి హోటల్ సెంటర్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైఎస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పల్నాడు, గుంటూరు జిల్లా పార్లమెంట్ పరిశీలికులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు మందపాటి శేషగిరి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ తిరుమల పవిత్రతను స్వామివారి ప్రసాదం విశిష్టతను చంద్రబాబు అపవిత్రం చేసినందుకు..ఆయన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లోనూ, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల మాజీ, చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, వార్డ్ ఇన్‌ఛార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్లు, జంబో కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర విలేకరి యార్లగడ్డ చంద్రశేఖర్ ఆజాద్‌కు ఘనసన్మానం

విశాలాంధ్ర-వినుకొండ: జాషువా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో గుర్రం జాషువా 129వ జయంతి ఉత్సవాల సందర్భంగా.. శనివారం రాత్రి జాషువా కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టుగా వినుకొండ విశాలాంధ్ర విలేఖరి యార్లగడ్డ చంద్రశేఖర్ ఆజాద్‌ను జాషువా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరిం చారు. విశాలాంధ్ర వార్షికోత్సవ సందర్భంగా విజయ వాడ విశాలాంధ్ర యాజమాన్యం, సీపీఐ రాష్ట్ర నేతలు వినుకొండలో పలు సంఘాల వారు స్థానిక ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, మక్కెన మల్లికార్జున రావు తదితరులు. ఇప్పటికే ఆజాద్‌ను ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ క్రమంలోనే శనివారం జాషువా జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు సిహెచ్ జాన్ సుందర్ రావు, కార్యదర్శి ఆర్ ప్రసన్నకుమార్, బి రవి కుమార్, పి.విజయ్, రమేష్, సీనియర్ న్యాయవాది పిజె లూకా పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు..

విశాలాంధ్ర-తెనాలి : ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో శివాజీ చౌక్ దగ్గర భగత్ సింగ్ 117వ జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ 117ను రద్దు చేసి ఉన్నత విద్యను చదువుకునే విద్యార్థుల జీవితాలను కాపాడాలని అన్నారు. ఆయా సమస్యలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులందరినీ కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు, ఏఐఎస్ఎఫ్ తెనాలి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గుండు శివ, చెన్నారి సాయి, నియోజకవర్గ అధ్యక్షులు కుంభ రవితేజ, నాయ కులు కావేటి యశ్వంత్, వివేక్, పండు, అన్నం సాయి, విద్యార్థి, యువజన, పార్టీ, మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.

వేమారెడ్డి ఆధ్వర్యంలో పూజలు

విశాలాంధ్ర-తాడేపల్లి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపుమేరకు తాడేపల్లిలోని పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేమారెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించిన వారిని దేవుడు క్షమించడని మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ నేతలు హెచ్చరించారు.

మంత్రి నాదెండ్లకు రావుల ధన్యావాదాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సివిల్ సప్లయిస్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా) వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక బస్టాండ్ వెనుక గల సివిల్ సప్లయిస్ గోడౌన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో రావుల అంజిబాబు మాట్లాడుతూ గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయిస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కూలీ రేట్ల అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసి తొమ్మిది నెలలు పూర్తయినా నూతన కూలీ రేట్ల జీఓను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, సివిల్ సప్లయిస్ అధికారులు తీవ్ర జాప్యం చేయటంపై, పని భద్రత కల్పించాలని, ప్రతి నెల పదో తేదీ కల్లా నెల బిల్లులు చెల్లించాలని కోరుతూ కార్మికులు ఆందోళన బాట పట్టిన నేపథ్యంలో కార్మిక సమస్యల పరిష్కరించాలని కోరుతూ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను యూనియన్ నాయకత్వం కలవటం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ కార్మిక సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే జీఓ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన వాయిదా వేసినట్లు రావుల అంజిబాబు తెలిపారు. త్వరితగతిన కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మంత్రికి ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కొట్ల మరియదాసు, దానం, వినుకొండ దేవిడ్, సురేష్, జాన్ బాబు, కాంతారావు, బుజ్జి, బాబు తదితరులు పాల్గొన్నారు.

అమ్రిత సాయిలో ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల లో విద్యార్ధిని విద్యార్ధులకు ఫ్రెషర్స్ డే నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ కె .రామ మోహన్ రావు తెలియ చేసారు. శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్ధులు ప్రథమ సంవత్సరం విద్యార్ధులకు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్స్ మరియు జూనియర్స్ స్నేహపూర్వ కంగా మెలగాలని, జూనియర్స్ మొదటి సంవత్సరం లోనే మంచి ప్రణాళిక తో నాలుగు సంవత్సరాల కోర్సు లో విజయం సాదించటానికి సిద్ధం గా ఉండాలని కోరారు. విద్యార్థులు టెక్నికల్ గా అభివృద్ధి చెంది ఆధునిక సాంకేతికతను పెంపొందించుకోవడానికి అమ్రిత సాయి సరైన వేదిక అని ఈసందర్బం గా తెలియచేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శశిధర్ మాట్లాడు తూ విద్యార్ధులు కళాశాల లో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ క్లబ్స్ ద్వారా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని,తద్వారా వారిలో లీడర్ షిప్ మరియు మేనేజింగ్ స్కిల్స్ తో పాటు ఆత్మ విశ్వాసం వంటి అంశాలు పెంపొందించు కోవచ్చునని తెలిపారు. కళాశాల లో ఉన్న అడ్వాన్డ్ లాబ్స్ ద్వారా విద్యార్ధులకు ట్రైనింగ్ ఇస్తున్నా మని, అంతే కాకుండా స్పెషల్ ప్రోగ్రామ్స్ ద్వారా టెక్నికల్ స్కిల్స్ మరియు, కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తదుపరి సీనియర్స్ మరియు జూనియర్స్ సాంప్రదాయ నృత్యాలను, నాటికలను, పలు చలన చిత్రాల గీతాలను , పాటలను ఆలపించి ప్రదర్శించారు. ముఖ్యంగా రీమిక్స్ సాంగ్స్ కు విద్యార్ధులు ఉత్సాహం తో కేరింతల తో స్టెప్స్ వేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ పి. చిరంజీవి , అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఎం శ్రీదేవి , అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం భగత్ సింగ్ జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చరిత్ర శాఖాధిపతి జి.సుజాత సారథ్యంలో ఈ వేడుకలు జరుగగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జగన్ మోహన్ రావు సందేశం ఇస్తూ, స్వాతంత్ర్య సమరయోధుడు, త్యాగశీలి,దేశభక్తి ప్రపూర్ణుడు అయిన భగత్ సింగ్ యొక్క జీవన విధానం, ఆయన దేశభక్తికి సంబంధించిన ఆయా సంఘటనలు కళ్లకు కట్టినట్టుగా విద్యార్థులకు వివరించారు.అధ్యాపకులు భగత్ సింగ్ యొక్క జీవిత అధ్యాయంలో కనిపించే వివిధ సందర్భాలు,కనిపించే సుగుణాలను సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన పలు పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్ జగన్ మోహన్ రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. బి. ఆనందకుమార్, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ ఆర్.హిమాలినీ దేవి, కంప్యూటర్ శాఖాధిపతి డాక్టర్ కె..సత్య రాజేష్, రామారావు, జ్యోత్స్న, చలం ప్రసాద్ మొదలైన అధ్యాపకులతో పాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : చేనేతలకు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్ లో ఏర్పాటుచేసిన హ్యాండ్లూమ్ బజార్ ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చేనేత కార్మికులకు, పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళి శాఖకమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు రంజన పాల్గొన్నారు.

విద్యార్థులు కళలు, క్రీడల్లోనూ రాణించాలి

-ఘనంగా నలంద డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు
-ఆకట్టుకున్న సాంస్కృతిక పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: విద్యార్థులు చదువుతో పాటు కళలు, క్రీడలు, సాహిత్య రంగాల్లో కూడా రాణించాలని కృష్ణా విశ్వ విద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎంవి బసవేశ్వరరావు అన్నారు. చదువుతో పాటు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకొని అందులో కూడా ప్రతిభ చాటాలన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. నిబద్ధత, పట్టుదల, లక్ష్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించగలమని అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నలంద డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులు, ధైర్యాన్ని, భరోసాని కల్పిస్తూ వారిలో నూతన ఉత్సాహాన్ని నింపేలా కళాశాల సీనియర్ విద్యార్థులు ఆట పాటలతో సందడి చేసారు. తెలుగు, హిందీ, మలయాళం సినిమా పాటలకు స్టెప్పులు వేస్తూ ఉర్రూతలూగించారు. వేదిక పై ఉన్న విద్యార్థులే కాకుండా, వేదిక ముందు కూర్చొని వీక్షిస్తున్న విద్యార్థులు సైతం చిందేశారు. విద్యార్థుల చప్పట్లు, కేరింతలతో కళాక్షేత్రం ప్రాంగణం మారుమోగింది. సాంప్రదాయ, ఆధునిక, పాశ్చాత్య వస్త్రధారణలో విద్యార్థులు ప్రదర్శించిన ఫాషన్ షో ఆకట్టుకుంది. సంగీతానికి అనుగుణంగా, లయబద్ధంగా ర్యాంప్ పై క్యాట్ వాక్ చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన కృష్ణా విశ్వ విద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. బుడమేరు వరద ముంపు సమయంలో నలంద విద్యార్థులు వరద బాధితులకు అందించిన సేవలు అభినందనీయమని అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోని అనేక కళాశాలలు విద్యార్థుల భవిత కోసం, సమాజం కోసం పనిచేస్తున్నాయని అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ విజయ్ బాబు మాట్లాడుతూ నలంద డిగ్రీ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు మంచి మార్గాన్ని చూపుతుందనే ఉద్దేశంతో విద్యార్థులు తమ కళాశాలలో చేరడం జరిగిందన్నారు. వారి నమ్మకానికి పూర్తి నిదర్శనం, ఈ సంవత్సరం డిగ్రీ అడ్మిషన్లేనని అన్నారు. మొదటి కౌన్సిలింగ్ లోనే 98 శాతం సీట్లు భర్తీ అయ్యాయని చెప్పారు. సి2సి కరికులం అమలు చేయడం వల్ల, విద్యార్థులు తమ కెరీర్ ను సెట్ చేసుకోవడానికి అవకాశం ఉండడంతో తమ కళాశాలలో చేరుతున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు వెల్కమ్ చెబుతూ సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించారన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో నూతన విద్యార్థులను అలరింపజేసి, కళాశాల సిస్టం, కళాశాల సాధించిన లక్ష్యాలను తెలియజేయడం జరిగిందన్నారు. అకాడెమిక్స్ లో టాపర్ లకు, వరద సహాయక చర్యల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేశామన్నారు.

'మణిపాల్'లో వరల్డ్ హార్ట్ డే

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : గుండె జబ్బులపై అవగాహన కల్పించేందుకు మణిపాల్ హాస్పిటల్ నందు వాకథాన్ నిర్వహించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మణిపాల్ హాస్పిటల్స్ ప్రజలలో గుండె జబ్బులపై అవగాహన పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో మణిపాల్ హాస్పిటల్ గుండె వైద్యులు డాక్టర్ ఎన్ మురళీకృష్ణ మాట్లాడుతు "నడకతోనే మన గుండెకు దీర్ఘాయుషు సాధ్యపడుతుందని చెప్పారు. వయసుతో నిమిత్తం లేకున్నా ప్రపంచాన్ని చుట్టుముడుతున్న గుండె సంబంధిత వ్యాధులకు శరీర శ్రమ లేకపోవడమే ప్రధాన కారణం అన్నారు. అందుకే నడక, ఈత కొట్టడం, సైక్లింగ్ చేయడం తదితర శారీరక శ్రమల ద్వారా మన గుండెను దీర్ఘకాలం పాటుఆరోగ్యంగా వుంచుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా, సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే సరసమైన ధరలకు అందుబాటులో వుండే విధంగా అధిక విలువ కలిగిన ఆరోగ్య ప్యాకేజీలు రూ.3999/-, రూ.5999/- రూ. 9999/- 10 అక్టోబర్ 2024 వరకు అందిస్తున్నామన్నారు. ఈ ప్యాకేజీలు రక్తంలో కొలెస్ట్రాల్ గుండె సంబంధిత సమస్యలను గుర్తించడానికి రూపొందించబడ్డాయన్నారు. తద్వారా గుండెపోటుగుండె సంబంధిత వ్యాధులను తగ్గించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి, మణిపాల్ కార్డియాలజిస్టులు డాక్టర్ ఎన్ మురళీకృష్ణ, డాక్టర్ నర్రా సందీప్, డాక్టర్ దిలీప్ రట్టి, డాక్టర్ లక్ష్మీ నవ్య, డాక్టర్ శ్రీనివాస్ బాబు, డాక్టర్ సమరసింహారెడ్డి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు ఫార్మా ప్రిన్సిపాల్ లక్ష్మణరావుకు ఉత్తమ ఓరల్ ప్రెసెంటేషన్ అవార్డు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లోని స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు ఈ నెల 26 నుండి 28 వరకు ఉత్కల్ విశ్వవిద్యాలయం (భువనేశ్వర్) ఒరిస్సాలో జరిగిన 27వ ఆప్టికాన్ 2024 లో పాల్గొని ఉత్తమ ఓరల్ ప్రెసెంటేషను సాధించారు. ఆప్టికాన్ 2024 అనేది ఫార్మసీ అధ్యాపకులకు ప్రతి సంవత్సరం అఖిల భారత ఫార్మసీ అధ్యాపకుల సంఘం నిర్వహిస్తారు. అందులో ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్ విభాగంలో డాక్టర్ ఏ లక్ష్మణరావు అధిక రక్త పీడనంకు వినియోగించే నిఫీడిపిన్ అంచనా వేసే పద్ధతులపై ఓరల్ ప్రజెంటేషన్ అందించి ఉత్తమ ఓరల్ ప్రెసెంటేషన్ అవార్డును గెలుచుకున్నారు. ప్రిన్సిపల్ లక్ష్మణరావు ఈ అవార్డును ఏపీటిఐ అధ్యక్షులు మిలింద్ జే ఉమేకర్, ఆప్టికాన్ 2024 సదస్సు కార్యదర్శి డాక్టర్ మిహీర్ కుమార్ కర్ అందుకున్నారు. అవార్డు గ్రహీతకు ప్రశంసా పత్రం మరియు మెమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కు కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ వి సత్యనారా యణ, కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వి రామకృష్ణ మరియు అధ్యాపకులు డాక్టర్ ఎస్కే అమీనాభి, డాక్టర్ పి రవిష, డాక్టర్ టీ ప్రశాంతి, డాక్టర్ టీ బాలకృష్ణ, బి సత్య శ్రీ, టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయి దాత్రి,కే పరిమళ,డాక్టర్ వి రజిని, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

విశాలాంధ్ర-విజయవాడ : వివిధ భాషలను అధ్యయనం చేయటం ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించ వచ్చుని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యాలయం (ముంబై) అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వివేకానంద్ అన్నారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం విజయవాడ పరిధిలో హిందీ భాషా ప్రాంతాల నుండి పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్ అధికారులు, ఉద్యోగులకు ప్రాంతీయ భాషకు తెలుగులో ప్రావీణ్యత పొందటానికి శిక్షణా తరగతులు విజయవాడలో కొనసాగుతున్నాయి. సభకు అతిథులుగా హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కవడే, జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి, పరీక్షా సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ పురీ, కన్వీనర్, శృతికాంత్ భారతి, అధ్యాపకులు లక్ష్మినారాయణ, విజయవాడ జోనల్ కార్యాలయం అధికారి సీవీఎన్. భాస్కర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రాచీన తెలుగు భాష ఎంతో గొప్పదన్నారు. హిందీ భాషా ప్రాంతాల నుండి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి, తెలుగు భాష అనర్గళంగా మాట్లాడడానికి ఈ తరగతులు చాలా బాగా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు వివేక్ సుధతో పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.